గురువారం 11 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం: మంత్రి డోలా
9

జగన్ పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం అధోగతి: యనమల
7

ధర్మారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం
9

# పెట్టుబడులకు అత్యుత్తమం ఏపీ

## బీపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

- దేశంలో ప్రముఖ ఆయిల్ కంపెనీ బీపీసీఎల్
- రూ.75 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటుకు సిద్ధం
- ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీలో దిట్ట విన్ ఫాస్ట్
- రాష్ట్రంలో ప్లాంట్ల ఏర్పాటుపై సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధులు
- అనువైన భూములు ఇస్తాం.. అన్ని విధాలా సహకరిస్తామని సీఎం హామీ

2



### రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలోనే రిఫైనరీ

- రూ.4 వేల కోట్లతో విన్ ఫాస్ట్ యూనిట్ కూడా
- రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్ వెల్లడి

- వివరాలు 2 లో..

నేడు అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో
### సీఎం చంద్రబాబు పర్యటన
8 లో

### ఆర్థికశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

### పొలిటికల్ పెన్‌కౌంటర్



శ్వేతపత్రం మాట వింటే ఫ్యానుపార్టీ వణికిపోతోంది. ఐదేళ్ల ఏలుబడిలో జగన్ చేసిన నేరాలు, నష్టాలు, పాపాలు ఘోరాలను శ్వేతపత్రాలుగా చంద్రబాబు బయటపెడుతుంటే.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నీలిపత్రిక రోత కథనాలను వండివార్చుతోంది.

కోడిగుడ్డుమీద ఈక
ఎన్నాళ్లని వెతుకుతావు!
కల్లిబొల్లి కథనాలతా
ఎన్నాళ్లని దేకుతావు!!

శ్వేతపత్రమనగానే
వణుకుతోంది ఫ్యానుపార్టీ!
శ్వేదమంత రంగరించి..
జల్లుతోంది బురదమట్టి!!

అబద్ధాలు, అసత్యాలు
వినరయ్యా.. జనాలు!
పారిపోక తప్పదులే..
విధ్వంసపు పాలకులు!

చంద్రన్నే క్షమించినా
క్షమించబోదు చట్టం..!
శిశుపాలుడి తప్పులకు
శిక్షలె కద న్యాయం!

-మహాదేవ

రేషన్ కార్డులు, పెన్షన్‌లు పునరుద్ధరించండి

## లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

### 15వ రోజూ భారీగా తరలి వచ్చిన ప్రజలు

- వివరాలు 3 లో..



వైసీపీకి అమ్ముడుపోయి

### క్రానికల్ తప్పుడు కథనం

- చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్న లోకేష్
- కార్యకర్తలు సంయమనం పాటించాలని హితవు

- వివరాలు 8 లో..



8

అంతర్జాతీయ ప్రమాణాలతో

### జూ పార్కుల అభివృద్ధి

- పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు
- అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు

### ప్రతి నీటిబొట్టునూ సద్వినియోగం చేసుకుంటాం

జలవనరుల మంత్రి నిమ్మల ఉద్ఘాటన

- కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు నీరు విడుదల
- సీఎం చంద్రబాబు దూరదృష్టికి నిలువుటద్దం పట్టిసీమ



5

### ప్రజలు ఛీ కొట్టినా హత్యా రాజకీయాలు వీడని వైసీపీ

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



- వివరాలు 5 లో..

### మత్స్యశాఖకు పూర్వ వైభవం తెస్తాం

మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన



- వివరాలు 7 లో..

### ఉచిత ఇసుకపై నీలి మీడియా దుష్ప్రచారం

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



- వివరాలు 4 లో..

### 1.29 లక్షల కోట్ల విద్యుత్ బాదుడుపై దొంగ 'సాక్షి' అబద్ధాలు!

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి



- వివరాలు 4 లో..

# పెట్టుబడులకు అత్యుత్తమం ఏపీ

## బీపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

- దేశంలో ప్రముఖ ఆయిల్ కంపెనీ బీపీసీఎల్
- రూ.75 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటుకు సిద్ధం
- ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీలో దిట్ట విన్ ఫాస్ట్
- రాష్ట్రంలో ప్లాంట్లు ఏర్పాటుపై సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధులు
- అనువైన భూములు ఇస్తాం.. అన్ని విధాలా సహకరిస్తామని సీఎం హామీ



అమరావతి (చైతన్యరథం): పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బీపీసీఎల్, వియత్నాం దేశానికి చెందిన విన్‌ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.75 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. చంద్రబాబు ఇటీవలి తన ఢిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా బుధవారం బీపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అవసరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బీపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు.



అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీలో వియత్నాంలో పేరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆ సంస్థ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బీపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.

### అన్ని సౌకర్యాలు కల్పిస్తాం: చంద్రబాబు

సమావేశం అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. దేశంలోని తూర్పు తీరంలో వ్యూహాత్మక స్థానంలో ఉన్న మన రాష్ట్రం గణనీయమైన పెట్రో కెమికల్ సామర్థ్యాలను కలిగి ఉందని తెలిపారు. ఏపీలో దాదాపు రూ.75 వేల కోట్ల పెట్టుబడితో చమురు శుద్ధి కర్మాగారం, పెట్రోకెమికల్ కారిడార్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 5వేల ఎకరాల భూమి అవసరమవుతుంది. అందుకే, 90 రోజుల్లో ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై వివరణాత్మక ప్రణాళికతో కూడిన సమగ్ర నివేదిక ఇవ్వాలని సంస్థ ప్రతినిధుల్ని కోరా. ఇబ్బంది లేని పద్ధతిలో ఆ సంస్థకు సౌకర్యాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఐదేళ్ల నుండి అభివృద్ధి అనే మాట కూడా వినపడకుండా విధ్వంసపాలన చేసిన వైసీపీ ప్రభుత్వం కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురాలేక పోగా, ఉన్న పరిశ్రమలను కూడా తరిమేశారు. వైసీపీ ప్రభుత్వ వేధింపులు తాళలేక, వారి నాయకులకు కప్పం కట్టలేక ఏపీ నుండి గత ఐదేళ్లుగా ఎన్నో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. అందులో జాకీ, అమర్ రాజా, లూలూ.. ఇలా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. అభివృద్ధి లేక పోగా రాష్ట్రం అరాచకానికి చిరునామాగా మారింది. 2019లో ఒక్కఛాన్స్ అంటూ వచ్చిన జగన్‌ను నమ్మి నిండా మునిగిన రాష్ట్ర ప్రజలు, అభివృద్ధి ప్రదాత చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు, ఇటీవలి ఎన్నికలలో పార్టీల తలరాతలు తలకిందులు చేస్తూ కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు రంగంలోకి దిగిపోయారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు పెట్టుబడుల వేటలో పడ్డారు. ఆయన కృషి ఫలించి బీపీసీఎల్ సంస్థ ఏపీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్రంలో భారీ రిఫైనరీ ఏర్పాటు చేయనుంది.

# ఏపీకి రిఫైనరీ!

- సీఎం చంద్రబాబుతో బీపీసీఎల్ ప్రతినిధుల భేటీ
- ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు దిశగా సుదీర్ఘ చర్చలు
- రూ.75వేల కోట్ల పెట్టుబడులకు సిద్ధం
- రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో చెప్పారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి భరత్ తెలిపారు. సచివాలయంలో బుధవారం సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడుతో బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్టు మంత్రి వెల్లడించారు. పరిశ్రమల మంత్రిగా కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఏపీలో ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుచేసే విషయంపై చర్చించినట్లు చెప్పారు. రాష్ట్రంలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధంగా ఉందన్నారు. మొదటగా రూ.50 వేలనుంచి రూ.75 వేల కోట్లు పెట్టుబడులు పెడతారని.. తర్వాత రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ కంపెనీ ఆసక్తి చూపుతున్నట్లు మంత్రి టిజి భరత్ చెప్పారు. ఇందుకోసం మూడు ప్రాంతాలను పరిశీలిస్తారన్నారు. 90 రోజుల తర్వాత మళ్లీ సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధులు భేటీ అవుతారని వెల్లడించారు. అప్పుడు



ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేసేదీ నిర్ణయిస్తారన్నారు. సీఎం చంద్రబాబు, బీపీసీఎల్ ప్రతినిధుల సమావేశం ఉత్సాహంగా సాగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నట్లు మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారన్నారు.

# ఏపీకి విన్ ఫాస్ట్!

- రూ.4 వేల కోట్ల పెట్టుబడులకు ఆసక్తి
- సీఎం చంద్రబాబుతో ప్రతినిధులు భేటీ
- వెల్లడించిన పరిశ్రమల మంత్రి టీజీ భరత్

అమరావతి (చైతన్య రథం): ప్రపంచంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో పేరున్న విన్ ఫాస్ట్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సీఎం చంద్రబాబుతో చెప్పారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. సచివాలయంలో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విన్ ఫాస్ట్ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి టిజి వెల్లడించారు. పరిశ్రమల మంత్రిగా విన్ ఫాస్ట్ ప్రతినిధులను ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నారు. వియత్నాంలో ఎంతో పేరుగాంచిన ఈ సంస్థ ఏపీలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు మంత్రి చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కానీ కృష్ణపట్నంలో కానీ ఎలక్ట్రానిక్ వెహికల్, బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను పెట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్నివిధాలా అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు కల్పనకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు చంద్ర బాబు హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. 30రోజుల తర్వాత రాయితీలపై చర్చించి అంతా ఒకే అయితే కంపెనీ ఎక్కడ ఏర్పాటుచేసే విషయం తెలుస్తుందన్నారు. చంద్రబాబు సీఎం అవ్వడంతో పారిశ్రామికవేత్తలు ఏపీకి తరలివస్తు న్నారన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారని మంత్రి తెలిపారు.

## రేషన్ కార్డులు, పెన్షన్‌లు పునరుద్ధరించండి

# లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

### - 15వ రోజూ భారీగా తరలి వచ్చిన ప్రజలు




అమరావతి(చైతన్యరథం):గత ప్రభుత్వ హయాంలో తొలగించిన పెన్షన్‌లు, రేషన్ కార్డులు పునరుద్ధరించి ఆదుకోవాలంటూ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ, శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్ కు' విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. 15వ రోజు బుధవారం 'ప్రజాదర్బార్' కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. అనారోగ్యంతో బాధపడుతున్నామని.. ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అన్యాక్రాంత మైన తమ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తిచేశారు. ప్రతి ఒక్కరి నుంచి విన్నపాలు స్వీకరించిన మంత్రి లోకేష్.. వాటి పరిష్కరానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.







### గడ్డం గ్యాంగ్‌పై చర్యలు తీసుకోండి

కృష్ణా జిల్లా గుడివాడలో గడ్డం గ్యాంగ్ ఆగడాలకు తీవ్రంగా నష్టపోయానని, సదరు గ్యాంగ్‌పై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ముసునూరి హరికృష్ణ..మంత్రి లోకేష్‌నుకలిసి ఫిర్యాదు చేశారు. ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ సంస్థలో ఎమ్ఎస్‌వోగా పని చేస్తున్నాను. 2017లో ఏపీ టిడ్కో గృహాలకు ఫైబర్ నెట్ ప్రసారాలు అందించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశిం చింది. దీంతో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రూ.50లక్షల వ్యయంతో వైరింగ్, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రసారాలు అందించాను. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. అప్పటి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అండతో గడ్డం గ్యాంగ్ రంగంలోకి దిగి ఫైబర్ నెట్ సిగ్నల్ వ్యవస్థకు విద్యుత్ ప్రసారం కాకుండా అడ్డుకున్నారు.నన్నుతీవ్రంగా వేధించారు. వైర్లను ధ్వంసం చేసి నష్టపరిచారు. గడ్డం గ్యాంగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని,వారి నుంచి రక్షణ కల్పించాలని హరికృష్ణ కోరారు. సదరు విజ్ఞప్తిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

### పెన్షన్‌లు, రేషన్ కార్డులు పునరుద్ధరించండి

క్యాన్సర్‌తో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయంచేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం నవులూరుకు చెందిన పుల్లకూర అరుణ.. లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా రేషన్‌కార్డు, పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రజా ప్రభుత్వంలో వాటిని మంజూరు చేయాలని నవులూరుకు చెందిన ఏఎస్ భ్రమరాంబ కోరారు. గత ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్ పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన బత్తుల కృష్ణ విజ్ఞప్తిచేశారు. దివ్యాంగుడైన తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన బి.రంగారావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె మంచానికి పరిమితమైందని, ఎలాంటి ఆధారం లేదని, ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన తోకల బాలాజి విజ్ఞప్తి చేశారు.



గత ప్రభుత్వం రద్దుచేసిన రేషన్‌కార్డు, వితంతు పెన్షన్ పునరుద్ధరిం చాలని మంగళగిరి కుప్పురావు కాల నీకి చెందిన జి.వెంకట లక్ష్మీ కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పి.అభిలేష్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన సీహెచ్. పల్లవి కోరారు. తన 75సెంట్ల భూమిని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తెనాలి మండ లం, కొలకలూరుకు చెందిన ముసునూరు నాగే శ్వరరావు కోరారు. మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న తమకు దారి సమస్య ఉందని, పరిష్కరించాలని ఏపీఎస్పీ విశ్రాంత ఉద్యోగులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. స్టేట్ పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్ కాలపరిమితి ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించాలని మంగళగిరి 6వ బెటా లియన్ సిబ్బంది కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బి-ఫార్మసీ అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని బీ-ఫార్మసీ గ్రాడ్యుయేట్ నిరుద్యోగులు కోరారు. సీపీఎస్ విధానం అమలు తేదీ కంటే ముందే నియామకపత్రాలు పొందిన తమకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 2003 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుళ్లు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.





చైతన్యరథం

## ప్రొఫెసర్ జయసింహులు మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి(చైతన్యరథం): సీనియర్ విద్యావేత్త, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వీ జయసింహులు నాయుడు మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. చదువుకునే రోజుల్లో ప్రొఫెసర్ జయసింహులు నా తోటి విద్యార్థి, స్నేహితుడు. వేలాదిమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంతో పాటు తన రచనల ద్వారా ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచారు. జయసింహులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలం..

### మంత్రి లోకేష్ సీరియస్
### - సమగ్ర విచారణకు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. ట్రిపుల్ ఐటీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఆయనను కలిశారు. తమ పిల్లల్ని అక్కడ చేర్పించి నష్టపోతున్నామంటూ వాపోయారు. క్యాంపస్ మొత్తం గంజాయికి అడ్డాగా మారిందని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన లోకేశ్.. సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడతానని హామీ ఇచ్చారు. గంజాయిని ప్రోత్సహించే స్థానిక రాజకీయ నాయకుల పైనా కఠిన చర్యలకు ఆదేశించారు. విద్యాలయాల్లో వాటి ఆనవాళ్ళు లేకుండా నిర్మూలిస్తామని తల్లిదండ్రులకు ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశగా కఠిన చర్యలు చేపట్టిందని లోకేశ్ వివరించారు. మరోవైపు క్యాంపస్‌లో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు మార్కుల పరంగా ఫెయిల్ అవుతున్నారని తల్లిదండ్రులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పదో తరగతిలో తమ పిల్లలు 90 శాతం పైగా మార్కులు సాధించారని.. కానీ ఇంటర్లో సిబ్బంది ఇంటర్నల్ మార్కుల విషయంలో ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను తప్పక పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడతానని లోకేశ్ హామీ ఇచ్చారు.

## రిఫైనరీ ఏర్పాటు విభజన చట్టంలోనే ఉంది

### - ఎంపీ బాలశౌరి

విజయవాడ: తెలంగాణా, ఏపీ విభజన తర్వాత ఏపీ పునర్విభజన చట్టంలో రాష్ట్రంలో ఒక రిఫైనరీ ఏర్పాటు చేయాలని ఉందని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి అన్నారు. ఇటీవల ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ అంశాన్ని కేంద్ర పెద్దలను కలిసి విన్నవించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ విషయమై బీపీసీయల్ సీఎండీ, ఇతర బోర్డు సభ్యులు బుధవారం రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారని తెలిపారు. ముందుగా అందరం దుర్గమ్మను దర్శించుకున్నామన్నారు. భగవంతుడి దయ వల్ల 60వేల కోట్ల ప్రాజెక్టు ఏపీకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. సీఎం, డిప్యూటీ సీఎం సూచనలతో ఎంపీలంతా ఈ ప్రాజెక్టు త్వరితగతిన తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు.

**దుర్గమ్మ దర్శనం...**

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, బీపీసీఎల్ సీఎండీ కృష్ణ కుమార్, బీపీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ గుప్తా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలతో ఆలయ ఈవో స్వాగతం పలికారు. అధికారులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.

# ఉచిత ఇసుకపై నీలిమీడియా దుష్ప్రచారం

- జగన్ చేయలేని పని చంద్రబాబు చేశారని కడుపుమంట
- అబద్ధాలనే నమ్ముకున్న వైసీపీ కచ్చితంగా గత చరిత్రగా మిగిలిపోతుంది
- వైసీపీ నేతలు ఇకనైనా నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలి
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



అమరావతి(చైతన్యరథం): అబద్ధాలు, అసత్యాన్ని నమ్ముకున్న వైసీపీ కచ్చితంగా గత చరిత్రగా మిగిలి పోతుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసు లు అన్నారు. వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న కడుపుమంటతో నీలి మీడియాతో విష ప్రచారం చేయిస్తూ.. ఉచిత ఇసుక పంపిణీపై తప్పుడు రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ వైసీపీ పాలనలో కుదేలైన నిర్మాణ రంగానికి పునరుజ్జీవం కల్పించడానికి, లక్షలమంది కార్మికులు తిరిగి ఉపాధి పొందేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు వచ్చారన్నా రు. ప్రభుత్వం గుర్తించిన స్టాక్ యార్డులలో ఉన్న ఇసుకను ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం అను మతి ఇచ్చింది. వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న అసూయతో వైసీపీ నేతలు రగిలిపోతున్నా రు. ఉచిత ఇసుకపై నీలిమీడియాతో వైసీపీ దుష్ప్ర చారం చేయిస్తోంది.

గడిచిన ఐదేళ్లలో వైసీపీ నేతలు సహజవనరులను దోచుకున్నారు. అధికారికంగా టన్ను ఇసుకకు రూ.475 ధర పెట్టి ప్రభుత్వానికి రూ.375 జమచేశారు. అనధికారికంగా అంతకు రెండింతల ధరలకు విక్రయించి దండుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఉచితంగా ఇసుక అందుబాటులో ఉంది. లోడింగ్, రవాణా ఛార్జీలను మాత్రమే వసూలు చేస్తూ ప్రజలకు ఇసుకను అందిస్తుంటే వైసీపీ నేతలకు కడుపుమంట ఎందుకని కాలవ ధ్వజమెత్తారు.

### విషం కక్కుతున్నారు

లక్షల మందికి మేలు జరుగుతుంటే వైసీపీ నేతల కు ఎందుకు కడుపుమంట? ఉచిత ఇసుకపై ఎందు కు విషం కక్కుతున్నారు? వైసీపీ నాయకుడు కొడాలి నాని వెళ్లి ఉచిత ఇసుకవిధానాన్ని పరిశీలించి అంతా సక్రమంగానే ఉందని మౌనంగా తిరిగొచ్చాడు. ఉచిత ఇసుకతో దాదాపు 125 వృత్తుల వారు బతికేందుకు చంద్రబాబు అవకాశం కల్పిస్తే వైసీపీ, నీలిమీడియా విషప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన నెల లోనే ఒక్కొక్క హామీని అమలుచేస్తూ.. ప్రజల్లోకి వెళు ంటే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతల స్వార్థం, ధనదాహానికి నిర్మాణ రంగం కుదేలైంది. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మం దికి ఉపాధి కల్పించే నిర్మాణరంగాన్ని ఇబ్బందుల పాలు చేశారు. 50లక్షల మంది భవ నిర్మాణ కార్మి కులు విపరీతమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయేలా చేశారు. కొత్త ఇసుక పాలసీతో భవనిర్మాణ కార్మికులను జగన్ రోడ్డు పాలు చేశారని కాలవ విమర్శించారు.

### వైసీపీ చరిత్ర ముగిసింది

వైసీపీ ప్రభుత్వం కనికరం లేకుండా నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తోంది. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే జగన్‌రెడ్డిని ఎంత కసితో ప్రజ లు ఓడించారో ఆ పార్టీ నేతలకు అర్థం కావడం లేదా? వైసీపీని రాష్ట్రం నుండి తరమికొట్టడానికి తిరుగులేని తీర్పు ఇచ్చినా వైసీపీ నేతలకు సిగ్గు, బుద్ధి రావడంలేదు. నీలిబుద్ధి, వక్రబుద్ధి ఇంకా మారకుంటే వైసీపీ నేతలను ఆ దేవుడు కూడా బాగుచేయలేడు. ఉచిత ఇసుక విధానం ఒక పవిత్ర కార్యక్రమం,లక్షల మందికి మేలు చేసే కార్యక్రమం పై విషప్రచారం చేస్తారా? మీకు అసలు బుద్ధి ఉందా? ఇకనైనా మారండి ప్రజల తరుఫున మాట్లా డటం నేర్చుకోండి. సోషల్ మీడియా పేటీఎం బ్యాచ్ ఉందని, నీలి మీడియా పత్రిక ఉందని ఒక అసత్యా న్ని పదే పదే చెప్పడం ద్వారా దాన్ని నిజం చేద్దామనే భ్రమలో ఉన్నారు. మీ అబద్ధాలను ప్రజలు తిప్పి కొట్టి చంద్రబాబుకు పట్టం కట్టారు అయినా మార లేదు. నిజాలను మరుగు పరచాలనో, సత్యాన్ని సమాధి చేయాలని ప్రయత్నం చేస్తే ఆ సత్యమే మిమ ల్ని, మీ పార్టీని దహిస్తుంది. కచ్చితంగా వైసీపీ అనేది ఒక గత చరిత్రగా మిగిలిపోతుంది. వైసీపీ భవిష్యత్ లేని పార్టీ. వైసీపీ నేతలు ఇకనైనా నిజాలు మాట్లాడ టం నేర్చుకోవాలి. ప్రభుత్వంపై విషం చిమ్మడం మానుకోవాలి. చంద్రబాబు బలమైన నాయకత్వం ఏపీకి అవసరమని నమ్మి ప్రజలందరు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ సహకారం, బీజేపీ బలంతో ఎన్డీఏ కూటమికి అఖండ మెజార్టీ వచ్చింది. ప్రజలందరి మేలుకోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికోసం కూటమి ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకోంటుంది. భవిష్యత్‌లో మరన్ని అద్భు తాలు జరగబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌రాతను మార్చే శక్తి, యుక్తి చంద్రబాబుకు ఉంది. ప్రజానీకం కోసం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసు కునే ప్రతి నిర్ణయాని స్వాగతించి బలపర్చాలని ప్రజ లకు కాలవ విజ్ఞప్తి చేశారు.

### 1.29 లక్షల కోట్ల విద్యుత్ బాదుడుపై

# దొంగ 'సాక్షి' అబద్ధాలు!

సెకీతో లాభమేగానీ నష్టం లేదని సాక్షి రాసింది పచ్చి అబద్ధం. రాజస్థాన్‌లో ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ 7వేల మెగావాట్లు కొనేందుకు జగన్ ప్రభుత్వం సెకీతో ఒప్పందం చేసుకుంది. 25ఏళ్ల కొనసాగే ఈ ఒప్పందం వల్ల ఏపీ ప్రజలపై 62వేల కోట్లకు పైగా భారం పడుతుంది. ఒక యూనిట్ రూ.1.99కి ఇతర రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకుంటే.. అదేకాలంలో జగన్ ప్రభుత్వం రూ.2.49లకు ఒప్పందం చేసుకుని ప్రజలకు నష్టం చేకూర్చింది. అంతేకాక రాజస్థాన్ నుంచి ఏపీకి విద్యుత్ జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జీఎన్ఏ) ద్వారా తెచ్చుకోవడానికి 25ఏళ్లలో రూ.62 వేల కోట్లు ట్రాన్స్‌మిషన్ ఖర్చవుతుంది. ఈ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేవని సాక్షి పచ్చి అబద్ధాలు రాసింది. ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు ఏపీ భరించాల్సిన అవసరం లేదని ఒప్పందంలోని ఏ పేరాలో, ఏ పేజీలో వుందో సాక్షి రుజువులు చూపలేదు. యూనిట్ విద్యుత్ రూ.2.49తోపాటు అదనంగా ట్రాన్స్ మిషన్ ఛార్జీల భారం 62వేల కోట్లు పైనే ఏపీ ప్రజలపై పడుతుందని విద్యుత్ శ్వేతపత్రం వాస్తవాన్నే ప్రకటించింది.



**గురజాల మాల్యాద్రి**
జాతీయ అధికార ప్రతినిధి

సెకీ ఒప్పందం వల్ల యువతకు ఉద్యోగాలు రావు. ప్రభుత్వానికి పన్నులు రావు. స్థానికులకు వ్యాపారాలు పెరగవు. రాజస్తాన్‌లో 7వేల మెగా వాట్లు సోలార్ ప్లాంట్లు నెలకొల్పుతారు. దానివల్ల ఆ రాష్ట్ర యువతకు ఉద్యోగాలు వస్తాయిగానీ మనకు రావు. ఏపీ విద్యుత్ వినియోగదారులు భారాలు మోసి, రాజస్థాన్ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా జగన్ ఎందుకు సెకీతో ఒప్పందం చేసుకున్నారు? గుజరాత్‌కు చెందిన ఈ ప్లాంట్ పారిశ్రామికవేత్తను ప్రసన్నం చేసుకుని జగన్ కేసులలో లబ్ధిపొందడానికే ఏపీ ప్రజలపై మోయలేని భారాలు మోపారు.

2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం రాయలసీమలో 7వేల మెగావాట్ల సోలార్, విండ్ ప్లాంట్లు స్థాపించింది. వీటిద్వారా రాయలసీమ యువత 13వేల మందికి ఉద్యోగాలు లభించాయి. రైతుల భూముల విలువ పెరిగింది. ప్రభుత్వానికి పన్నులు పెరిగాయి. జగన్ ఇలా రాయలసీమలో ప్లాంట్లు స్థాపించకుండా రాజస్థాన్ ప్లాంట్లనుంచి విద్యుత్ కొనే విధంగా సెకీతో ఒప్పందం చేసు కోవడం రాయలసీమ ద్రోహంకాదా?

చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉండగా జగన్‌పాలనలో లోటుఎందుకు ఏర్పడింది. అధిక ధరలకు 43వేల మిలియన్ యూనిట్లు ఇతర రాష్ట్రాల నుంచి కొని రూ.26వేల కోట్ల భారం ప్రజలపై వేసింది వాస్తవం కాదా?

చంద్రబాబు పాలనలో యూనిట్ విద్యుత్ సరాసరి రూ.4కు కొంటే, జగన్ రూ.7.60లకు అంటే రెట్టింపు ధరకు ఎందుకు కొన్నారు. కమీషన్ల కోసం కాదా?

ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు, బొగ్గు తదితర విద్యుత్ పరికరాలు చంద్రబాబు ప్రభుత్వం కన్నా రెండు రెట్లు, మూడు రెట్లు అధికంగా రేట్లుపెట్టి ఎందుకు కొన్నారు? కమీషన్ల కోసం కాదా?

2014-19 మధ్య చంద్రబాబు 10వేల మెగా వాట్ల సామర్థ్యంగల విద్యుత్ ప్లాంట్లు అదనంగా స్థాపించారు. మరి 2019-24మధ్య జగన్ ఒక్క టైనా కొత్త విద్యుత్ ప్లాంట్ ఎందుకు స్థాపించలేదు. రూ.32వేల కోట్ల విద్యుత్‌చార్జీల బాదుడు, రూ.49 వేల కోట్ల అప్పులుతెచ్చారు.అయినా విద్యుత్ కోతల తో ప్రజలను, పరిశ్రమలను అల్లాడించింది చాలక, సాక్షి అబద్ధాల రాతలు రాసింది. అబద్ధాలు నమ్మి మోసపోవడానికి ఏపీ ప్రజలు మరోసారి సిద్ధంగా లేరు.విద్యుత్ వ్యవస్థను విధ్వంసం చేసినం దుకు జగన్, పెద్దిరెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

# ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకుంటాం

## జలవనరుల మంత్రి నిమ్మల ఉద్ఘాటన

- కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు నీరు విడుదల
- సీఎం చంద్రబాబు నాయుడి దూరదృష్టికి నిలువుటద్దం పట్టిసీమ
- నిర్లక్ష్యానికి గురైన తాగునీరు, సాగునీటి రంగాలకు జీవం పోసేందుకు చర్యలు
- యుద్ధప్రాతిపదికన కాలువలు, డ్రెయిన్లలో తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపు



అమరావతి(చైతన్యరథం): జగన్ అసమర్థ, అరాచక పాలనలో ప్రాణాల్ని నిలుపుకునేందుకు అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

బుధవారం ప్రకాశం బ్యారేజీ-కృష్ణా తూర్పు డెల్టా హెడ్ రెగ్యులేటర్ వద్ద కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), జిల్లా కలెక్టర్ జీ సృజన, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, విజయవాడ సెంట్రల్, అవనిగడ్డ, పెడన, గన్నవరం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి, పసుపు కుంకుమలు సమర్పించి నీటిని విడుదల చేశారు.

అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలతో పాటు, రాష్ట్రం మొత్తం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఉన్న ఆయకట్టును కాపాడుకుంటూ కొత్త ఆయకట్టు అభివృద్ధికి కృషిచేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, రైతులను అభివృద్ధి పథంలో నడిపించొచ్చన్నారు.

ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని.. దీంతో గోదావరి జలాలు, కృష్ణాకు చేరి దాదాపు 13లక్షల ఎకరాలకు సాగునీరు,30-40లక్షల మందికి తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు. జగన్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాల సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టిసీమ నుంచి 6,500క్యూసెక్కుల వరకు నీరు విడుదలవుతోందని.. మరో 500-600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. కృష్ణా డెల్టా కాలువలకు నీరు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని.. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి, తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు. తూర్పు డెల్టాలో ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,000 ఎకరాలకు సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. డెల్టా కాలువలు, డ్రెయిన్లలో పూడిక, గుర్రపు డెక్క, తూటికాడ వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్క, తూడు తీసే పనులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

### సరైన నిర్వహణ లేక తీవ్ర నష్టం: మంత్రి కొలుసు

రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జగన్ పాలనలో సరైన నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. చిన్నపాటి వర్షాలకు పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాలువలతో పాటు డ్రెయిన్లు చాలా ముఖ్యమని..వీటిలో పూడిక తీయకపోవడం వల్ల కృష్ణా డెల్టా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. పెడన, అవనిగడ్డ, బందరు ప్రాంతాల రైతులు ఇబ్బందిపడ్డారన్నారు. మెట్టప్రాంతాలైన నూజివీడు, మైలవరం, తిరువూరు ప్రాంతాలకు ప్రాణాధారమైన చింతలపూడి ఎత్తిపోతలకు గతంలో చంద్రబాబు నాయుడి హయాంలో రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తే.. గత ప్రభుత్వం రూ.50కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు.దాదాపు 2,80,000 ఎకరాలకు సాగునీరు అందించగలిగే సామర్థ్యమున్న చింతలపూడిని నిర్లక్ష్యం చేయడం వల్ల పంట భూములు బీళ్లుగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఇంతలా నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కాలువలకు నీరు విడుదల చేసే ముందు నిర్వహణ పనులు పూర్తిచేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

### చివరి ఎకరాకూ సాగునీరు: మంత్రి కొల్లు

రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సాగునీరు మాట అటుంచి కృష్ణా డెల్టా ప్రజలు తాగునీటి సమస్యతో గొంతెండుతున్న పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కించేందుకు తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు నీరు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి,జలవనరులశాఖ మంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టిసీమ ఎత్తిపోతలను గతంలో హేళన చేస్తూ మాట్లాడారని.. నేడు ఆ పథకంతో ఎంత ప్రయోజనం జరుగుతుందో చూస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరిచ్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. పులిచింతలలో 35 టీఎంసీల నీరు నిల్వచేసే అవకాశం ఉన్నా గత పాలకులు చేతకానితనంతో నేడు 0.5 టీఎంసీల నీరు కూడా లేకుండా తయారు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన నిర్వహణ పనులను పూర్తిచేసి చివరి ఎకరాకూ సాగునీరు అందించేందుకు కృషిచేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ సలహాదారులు ఎం.వెంకటేశ్వరరావు,ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణ రెడ్డి, ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్‌బాబు, కేసీ డివిజన్ ఈఈ పీఆర్ కృష్ణారావు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రైతు సంఘాల ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కగా ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, ఇందులో రైవస్ కెనాల్‌కు 900 క్యూసెక్కులు, ఏలూరు కెనాల్‌కు 300 క్యూసెక్కులు, బందరు కెనాల్‌కు 300 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నట్లు ఇరిగేషన్ ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్ బాబు తెలిపారు.





# ప్రజలు ఛీ కొట్టినా హత్యా రాజకీయాలు వీడని వైసీపీ

## మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

- అనంతపురం జిల్లాలో టీడీపీ కార్యకర్త ఆదెప్ప హత్య బాధాకరం
- ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- కూటమి ప్రభుత్వం వచ్చాక 9 మంది టీడీపీ కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారు
- అధినేత జగన్ దారిలోనే వైసీపీ మూకలు

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని, ఆ పార్టీ హత్యా రాజకీయాలు మానటం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం మెచ్చిరిలో టీడీపీ కార్యకర్త గొల్ల ఆదెప్పను వైసీపీ నేతలు హత్య చేయటం బాధాకరమన్నారు. కర్ణాటక వెళ్లి తిరిగివస్తున్న ఆదెప్పను అడ్డుకున్న వైసీపీ కార్యకర్తలు అతనిపై కత్తులతో దాడి చేసి నరికి చంపారన్నారు. యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్టు జగన్మోహన్‌రెడ్డి బాటలోనే వైసీపీ రౌడీ మూకలు పయనిస్తున్నాయని విమర్శించారు. అరాచకపాలనను భరించలేక ప్రజలు ఛీకొట్టినా జగన్మోహన్‌రెడ్డి హింస, హత్యా రాజకీయాలు మానటం లేదని పల్లా ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకూ 9 మంది టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతలు పొట్టనపెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



గ్రామంలో ఆలయ అర్చకత్వం విషయంలో ఆదెప్పతో గొడవ పడిన వైసీపీ కార్యకర్తలు అతనిపై కక్ష పెట్టుకుని మాటు వేసి హతమార్చారన్నారు. మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆదెప్ప కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆలయాలకు త్వరలోనే పాలకమండళ్లు

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

అమరావతి: రాష్ట్రంలోని ఆలయాలకు త్వరలోనే పాలకమండళ్లను ఏర్పాటు చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది ప్రధాన దేవాలయాల్లో సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర అంశాలపై సమీక్షిస్తున్నామన్నారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ అమ్మవారిని కుటుంబసమేతంగా ఆయన బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి మంత్రికి అధికారులు వివరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. త్వరలోనే అన్ని ఆలయాలకు కొత్త పాలకమండకళ్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత అప్పటి వరకు కొనసాగిన పాలకమండళ్ల సభ్యులు తమ పదవీకాలంతో సంబంధం లేకుండా నైతిక విలువలు పాటించి రాజీనామాలు చేయటం సాంప్రదాయం. లేని పక్షంలో ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే సీఎం చంద్రబాబు దేవాదాయశాఖపై సమీక్ష చేస్తారు. ఆయన సూచనల మేరకు ముందడుగు వేస్తాం. కొత్త పాలకమండళ్లను నియమిస్తాం. హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరినీ గౌరవించడం మన సంప్రదాయం. ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం తెలిపారు.

చైతన్యరథం

# మత్స్యశాఖకు పూర్వ వైభవం తెస్తాం

## మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన

- 4 వేల వేట పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి
- మత్స్య సంపద అభివృద్ధి, ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- గత ప్రభుత్వంలో మత్స్యశాఖ నిర్లక్ష్యానికి గురైంది..
- 2014- 2019లో మత్స్యకారులకు అమలు చేసిన పథకాలు పునరుద్ధరణ
- గత ప్రభుత్వ డీజిల్ సబ్సిడీ బకాయిలు రూ.10 కోట్లు చెల్లించాలి




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మత్స్యశాఖ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతోందని వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరులోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..నేడు జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా మత్స్యశాఖపై సమీక్ష నిర్వహించానని తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యశాఖ ఉందా అనే విధంగా తయారు చేశారని వ్యాఖ్యానించారు. మత్స్యకారులకు డీజిల్ రాయితీ గత ప్రభుత్వంలో రూ.10కోట్ల బకాయి ఉందని, డీజిల్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.మత్స్యశాఖలో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి విషయంలో కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో అమలుచేస్తున్న కార్యక్రమాలపై అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని మంత్రి అధికారులకు సూచించారు.

### మత్స్యకార భృతిపై కీలక ఆదేశాలు..

గత ప్రభుత్వంలో మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో ఇచ్చే భృతిని నిష్పక్షపాతంగా ఇవ్వలేదని, చాలాచోట్ల అనర్హులకు అందజేశారనివిమర్శించారు. ఈ నేపథ్యంలో వేట నిషేధసమయంలో మత్స్యకారులకు ఇచ్చేపరిహారం,లబ్ధిదారులపై రీసర్వేచేసి 20రోజుల్లో నివేదికఇవ్వాలని అధికారులకు సూచించారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తుల సామర్థ్యం పెంచాలని,ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. 947కిలో మీటర్ల సుదీర్ఘ సాగరతీరం ఉన్న మనరాష్ట్రంలో మత్స్య ఉత్పత్తికి,ఎగుమతులకు ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

### గత ప్రభుత్వంలో అమలు చేసిన కార్యక్రమాలపై పున:పరిశీలన..

గత ప్రభుత్వ హయాంలో ఐదు హార్బర్లకు టెండర్లు పిలిచి సొంతవారికే కట్టబెట్టారని, పనులు ప్రారంభించేందుకు అప్పటి ప్రభుత్వం 40 శాతం నిధులు కూడా చెల్లించిందన్నారు. రెండోసారి నాలుగు హార్బర్లను అప్పటి ఎమ్మెల్యేకు, ఆయన తమ్ముడికి ఇచ్చారని ఆరోపించారు. ఈ నాలుగింటిలో రెండు హార్బర్లు పనిచేయడం లేదని, ఈ నేపథ్యంలో.. 2019-24లో మత్స్యశాఖలో అమలు చేసిన కార్యక్రమాలపై పున:పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని సూచించారు. బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించాలన్నారు.

అలాగే, 2014-2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యశాఖ అమలు చేసిన పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యశాఖకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులపై నివేదికలు రూపొందిస్తే రానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో వాటికి ఆమోదం లభించేలా ప్రయత్నం చేస్తానన్నారు. వేట సమయంలో మత్స్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాల విషయంలో చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు షెల్టర్ల నిర్మాణంపై కూడా ప్రణాళికలు రూపొందించాలన్నారు.మత్స్యకారులకు బ్యాంకుల నుంచి లభించే రుణాలు, వాటికి సంబంధించిన వివరాలపై నివేదికలు సమర్పించాలన్నారు. విజయవాడ, కలిదిండిలో ఉన్న ఆక్వా హబ్స్ మాదిరి జిల్లా కేంద్రాల్లో కూడా హబ్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారులను అప్రమత్తం చేయడంతో పాటు వారు క్షేమంగా ఒడ్డుకు చేరుకునేలా వేటకు వెళ్లే పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 20 వేల వేట పడవులు ఉన్నాయని, వాటిలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 4 వేల పడవలకు శాటిలైట్ సిస్టమ్‌ను పెడుతున్నామన్నారు. దశలవారీగా మిగిలిన పడవలకు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మత్స్యశాఖల సెక్రటరీ అహ్మద్ బాబు, మత్స్యశాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి, మత్స్యశాఖ అదనపు సంచాలకులు ఎస్. అంజలి, జాయింట్ డైరెక్టర్లు వి. వెంకటేశ్వరరావు, జి. హీరా నాయక్, ఎస్.కె. లాల్ మహ్మద్, డిప్యూటీ డైరెక్టర్లు పి. మాధవీలత, పి.వి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ పి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

---

## కేటీఆర్‌కు మంత్రి సత్యకుమార్ ఘాటు కౌంటర్

అమరావతి: ఏపీలో వైసీపీ ఓటమి దిగ్భ్రాంతి కలిగించిందని, ముఖ్యంగా ధర్మవరంలో కేతిరెడ్డి ఓటమి చాలా ఆశ్చర్యానికి గురిచేసిందని, కేతిరెడ్డి వంటి వ్యక్తి ఓడిపోవడం ఏంటని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో బదులిచ్చారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే ఓటమిపై తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ చిలక పలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. ధరణీ పేరుతో తెలంగాణలో మీరు నడిపిన భూ మాఫియా మాదిరే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో మీ భూ



బకాసుర మిత్రుడు ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు, ప్రజల ఆస్తులను ఆక్రమించాడు. చివరికి చెరువులు, కొండలను కూడా అతడు కబళించాడు. గుడ్ మార్నింగ్ అంటే ప్రజలకు గుర్తుకు వచ్చేది కబ్జా... కలెక్షన్... కరప్షన్... కమీషన్లే! ఫాంహౌస్ కు పరిమితమైన మీరు ఎక్స్ లో అడిగినా అతడి గురించి ధర్మవరం ప్రజలు సమాధానం చెబుతారు. మీ అవినీతిని ప్రశ్నిస్తూ నిర్మాణాత్మక విమర్శ చేసినందుకు నాలుగు సంవత్సరాల క్రితం నన్ను ఎక్స్ (ట్విట్టర్) లో బ్లాక్ చేశారు. ఈ అవినీతి, అహంకారం, అసమర్థతే మిమ్మల్ని, మీ ప్రియమిత్రులు జగన్, కేతిరెడ్డిలను ఓడించాయి. ఒకే జాతి పక్షులు ఒకరికొకరు 'సర్టిఫికెట్' లు ఇచ్చుకుంటూ ఓదార్చుకోండి" అంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఇటీవలి ఎన్నికల్లో సత్యకుమార్ యాదవ్ బీజేపీ అభ్యర్థిగా ధర్మవరం నుంచి పోటీ చేసి వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఓడించడం తెలిసిందే.

---

## జగన్ పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం అధోగతి

- అభివృద్ధిలో మరింత వెనక్కి
- సామాజిక, ఆర్థిక సర్వేపై స్పందించే ధైర్యం ఉందా
- టీడీపీ సీనియర్ నేత యనమల సవాల్



అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనక్కి వెళ్లిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి విధ్వంసకర విధానాలతో రాష్ట్రంలోని అన్ని రంగాలు కుప్పకూలాయన్నారు. 2014-19 మధ్య అభివృద్ధికి చోదకశక్తులుగా టీడీపీ ప్రభుత్వం గుర్తించిన పోలవరం, నదుల అనుసంధానం,ప్రజారాజధాని అమరావతి నిర్మాణం, విద్యుత్, పారిశ్రామిక రంగాలు, తదితరాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. జగన్ పాలనలో ఏపీ ఆర్థికవృద్ధి అధోగతిపాలయిందనే వాస్తవాన్ని ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక సర్వే-2022-23 వెల్లడించిందన్నారు. ఈ సర్వేపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా అని ఒక ప్రకటనలో యనమల సవాల్ విసిరారు.

వందేళ్ల వ్యవసాయ చరిత్రలో ఎన్నడూ లేనంతగా జగన్ పాలనలో పంటల సాగు పాతాళానికి పడిపోయింది. 12.85 శాతం నుండి 6.14 శాతానికి వ్యవసాయ రంగం జీఎస్‌డీపీ పడిపోయింది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో పంటలకు నీరందక, ఉత్పత్తులు లేక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్ రెడ్డి తప్పుడు విధానాలు, ఆక్వా విద్యుత్ రేట్ల పెంపు, అవినీతి వల్ల మత్స్య, ఆక్వా రంగం బలైంది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో 2 లక్షల హెక్టార్లకు ఆక్వా సాగు పెంచాం. ఎగుమతులలో మొదటి స్థానంలో నిలిపాం. నాడు రాష్ట్రానికి ఏటా రూ.66 వేల కోట్ల జీవీఏ అందించగా.. జగన్ హయాంలో సంక్షోభంలో కూరుకుపోయింది. ఆక్వా సాగు ఖర్చు రెండు రెట్లు పెరిగింది. మద్దతు ధర లభించ లేదు.

జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు వల్ల కుదేలైన అత్యంత కీలకమైన రంగం పారిశ్రామిక రంగం. రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు జంకారు. కొత్తగా పరిశ్రమలు రాకపోగా ఉన్న కంపెనీలు సైతం మూతపడ్డాయి. రాష్ట్ర నిరుద్యోగిత శాతం దేశ నిరుద్యోగిత శాతం కంటే ఎక్కువగా ఉంది. నాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా తీసుకున్న నిర్ణయా ల వల్ల పెట్టుబడుదారులు క్యూ కట్టగా అదే స్థాయిలో పర్యాటక రంగం అభివృద్ధి చెందింది. ఎక్కువ శాతం విదేశీయులు మన రాష్ట్రంలో పర్యటించేవారు.తద్వారా హోటళ్లు, రెస్టారెంట్లు ఎక్కువ అవ్వడంతో పాటుగా ఉపాధి లభించేది. 2019 తర్వాత పర్యాటకరంగాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేయడంతో 9.49 శాతం నుండి 5.08శాతానికి జీఎస్‌డీపీ పడిపోయింది.

వైసీపీ పాలనలో నిర్వహణాలోపంతో ప్రభు త్వాసుపత్రులను నరకకూపాలుగా తయారు చేశారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేయడంతో పేదలకు ఉచిత వైద్యం దూరమైంది. రాష్ట్రంలో నుంచి ఐటీ కంపెనీలు పరారయ్యాయి. ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఎన్నడూ లేని విధంగా మీడియాపై ఆంక్షలు విధించారు. విద్యా రంగాన్ని భ్రష్టుపట్టించారు.

విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు 2014లో సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారు. సంపద సృష్టిస్తూనే మెరుగైన సంక్షేమపథకాలు అందించారు. రాష్ట్రానికి స్వదేశీ-విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు పెరిగాయి. ఒక వైపు రాష్ట్ర రాజధానిని నిర్మిస్తూనే అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశారు. దాని ఫలితమే 8.98శాతం జీఎస్ డీపీ సాధించాం.

2019 నుంచి సమీకరణాలు మారాయి. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిపోయింది. ఐదేళ్లు రాజధానే లేకుండా పరిపాలించడంతో పాటు అన్ని రంగాలను కుదిపేశారు. దీంతో జీఎస్‌డీపీ 4.46శాతానికి పడిపోయింది. ఈ ఆర్థిక సర్వేపై స్పందించే ధైర్యం జగన్‌రెడ్డి ఉందా? అభివృద్ధి విధ్వంసకర విధానాలకు నిదర్శనంగా నిలిచిన జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించారు. ఏమి చేయకుండానే అన్ని చేశామని గప్పాలు చెప్పుకున్నవారి తలరాతలను ప్రజలు తిరగ రాశారని యనమల అన్నారు.

### నేడు అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో

# సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో పర్యటిస్తారు. ఉదయం 10.00 గంటలకు ఉండవల్లి నివాసం నుండి పర్యటనకు బయలుదేరుతారు. 11.20 నుంచి 11.50 వరకు అనకాపల్లి జిల్లాలోని దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాలువను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12.35 నుండి 1.30 వరకు విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్టును సందర్శిస్తారు. అనంతరం ఎయిర్ పోర్టు పనులు జరుగుతున్న తీరుపై అధికారులతో సమీక్షిస్తారు.

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 వరకు విశాఖపట్నంలో వర్చువల్‌గా సీఐఐ కాన్ఫరెన్సులో పాల్గొంటారు. అనంతరం విశాఖజిల్లాలోని మెడ్‌టెక్ జోన్ వర్గాలతో సమావేశమవుతారు. సాయంత్రం 4.50-06.00 విశాఖపట్నం ఎయిర్ పోర్టు లాంజ్‌లో అధికారులతో సమావేశమై గత ఐదేళ్లలో నిలిచిపోయిన పలు ప్రాజెక్టుల స్థితిగతులపై సమీక్ష నిర్వహిస్తారు. రాత్రి 7.45 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## ఆర్థికశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: ఆర్థికశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయాలపై అధికారులను అరా తీశారు. అన్ని రకాల అప్పులు కలిపి మొత్తం రూ.14లక్షల కోట్ల వరకు ఉన్నాయని ఆర్థికశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సీఎం చర్చించారు. ఇప్పటికే దీనిపై శాఖల వారీగా వివరాలు కోరినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ పెట్టాలని ఆర్థిక శాఖ ఈ సందర్భంగా ప్రతిపాదించింది.

### వైసీపీకి అమ్ముడుపోయి

# క్రానికల్ తప్పుడు కథనం

- చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్న లోకేష్
- కార్యకర్తలు సంయమనం పాటించాలని హితవు



అమరావతి(చైతన్యరథం): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఏపీ ప్రభుత్వం యూ టర్న్ తీసుకుందంటూ డక్కన్ క్రానికల్ దినపత్రికలో వచ్చిన వార్త అభూత కల్పన అని, దురుద్దేశంతో కూడుకున్నదని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఖండించారు. అదే సమయంలో విశాఖలోని ఆ పత్రిక కార్యాలయం వద్ద సైన్‌బోర్డును టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వైసీపీకి ప్రయోజనం చేకూర్చేందుకు, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి, నగరవాసుల్లో అశాంతి రేకెత్తించే దురుద్దేశంతో డక్కన్ క్రానికల్ దినపత్రిక ఆ కథనాన్ని వండివార్చిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందుకోసం అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. మన రాష్ట్ర నాశనాన్ని కోరుకుంటూ నీలి మీడియాలో వచ్చే ఇలాంటి తప్పుడు కథనాలను నమ్మవద్దని రాష్ట్ర ప్రజలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో విశాఖలోని దక్కన్ క్రానికల్ కార్యాలయం వద్ద ఉన్న ఆ పత్రిక సైన్‌బోర్డును టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేయటం సరికాదని లోకేష్ హితవు పలికారు. కార్యకర్తలు భావోద్రేకాలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని కోరారు. వాస్తవదూరమైన, పక్షపాత ధోరణితో కూడిన ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురించే నీలి మీడియా సంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి



- పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు
- అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి
- కొత్తగా ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి
- అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాములను చేయండి
- సంస్థల ప్రతినిధులతో తేనీటి సేవనం ఏర్పాటు చేయండి
- రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేద్దాం
- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు

మంగళగిరి: రాష్ట్రంలో జంతు ప్రదర్శన శాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమా వేశంలో అధికారులతో ఆయన సమీక్షిం చారు. రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఏపీ గౌరవ చైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై పవన్ చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం, తిరుపతిలో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

### పీపీపీ విధానంపై దృష్టిసారించాలి

జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన..ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాములను చేయాలని, పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పారిశ్రామిక వేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శన శాలల అభివృద్ధిలో పాలుపంచుకునేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి జోన్ల వారీగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేద్దామని చెప్పారు. ఈ సమీక్షలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్‌వోఎఫ్ఎఫ్) చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె.కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శరవణన్, ఎస్.నాగేశ్వరరావు, శ్రీకాంతనాథ్‌రెడ్డి, సి.సెల్వం, మంగమ్మ, ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్సిటీ వెటర్నరీ డిపార్ట్‌మెంట్ డీన్ కె.వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాలుష్య నియంత్రణకు

# ఫిర్యాదులు స్వీకరించండి

- ప్రతిరోజూ నిర్ణీత వేళలు ప్రకటించాలి
- ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రణాళికలు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు

మంగళగిరి:రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్లి తమ సమస్యలు తెలియచేసేందుకు, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతిరోజూ రెండు గంటల పాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ సమావేశమ య్యారు. మండలి ప్రధాన కార్యాలయంతో పాటు రీజినల్, జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు సమయం కేటాయించాలని సూచించారు. మండలి వెబ్ సైట్‌లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల మధ్య ఫిర్యాదులు స్వీకరణ, సమస్యలు తెలుసుకునేందుకు సమయం నిర్దేశిస్తామని ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎస్.వి.భాస్కరరావు, కె.శ్రీరామమూర్తి, పి.ప్రసాదరావు పాల్గొన్నారు.

## ధర్మవరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా పనిచేస్తా
- సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



ధర్మవరం: అభివృద్ధి ప్రజా సంక్షేమమే అజెండాగా ధర్మవరాన్ని నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళతా నని వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సమీక్షకు ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని తమ శాఖలలో జరుగుతున్న పనుల వివరాలను ప్రగతిని అధికారులు నివేదిక రూపంలో మంత్రి దృష్టికి తీసు కెళ్లారు. అనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధర్మవరం నియోజకవర్గాన్ని ప్రథమ శ్రేణిలో నిలిపేం దుకు అభివృద్ధిలో తన మార్కు చూపించేం దుకు కృషిచేస్తానని తెలిపారు. గత ప్రభు త్వం కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వి నియోగం చేసి సొంత పథకాలకు వాడు తుందని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పనులలో వైకాపా నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడి దోచుకున్నా రని తెలిపారు.అధికారులతో సమన్వయం తో పనిచేసి నియోజకవర్గం అభివృద్ధి వైపు నడిపించేలా కృషిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ఎంపి కేశినేని చిన్నిని కలిసిన ఎంపి బాలశౌరి

విజయవాడ: విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను జనసేన పార్టీ మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి బాలశౌరికి ఎంపి కేశినేని శివనాథ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వీరిద్దరూ కాసేపు రాష్ట్ర, కేంద్ర రాజకీయాల గురించి చర్చించుకున్నారు. అలాగే రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం నుంచి వచ్చే నిధుల విషయంలో సమష్టిగా కృషి చేయాలని భావించారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై మాట్లాడుకున్నారు

## కిడ్నీ రాకెట్‌లో ఐదుగురిపై కేసు నమోదు

గుంటూరు: విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారానికి సంబంధించి ఐదుగురిపై కేసు నమోదైంది. రూ.30 లక్షలు ఇస్తామని నమ్మించి తన కిడ్నీ తీసుకొని డబ్బులు ఇవ్వకుండా మోసగించారని గుంటూరుకు చెందిన బాధితుడు గార్లపాటి మధుబాబు గత సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దీనిపై స్పందించిన ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేక దర్యాప్తునకు గుంటూరు పశ్చిమ డీఎస్పీ మహేష్‌ను ఆదేశించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని హోం మంత్రి అనిత కూడా ఆదేశాలిచ్చారు. దీంతో ఈ కేసును పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ఆధారంగా అతన్ని మోసంచేసి కిడ్నీ మార్పిడి చేయడం, అందుకు నకిలీ పత్రాలు సృష్టించడం తదితర నేరపూరితమైన చర్యలపై పలు సెక్షన్ల కింద నగరంపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. కిడ్నీ రాకెట్ వ్యవహారంలో బాషా,వెంకట్,సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని పోలీసులు తేల్చారు. డాక్టర్ శరత్‌బాబుతో పాటు కిడ్నీ స్వీకర్త వెంకటస్వామిపైనా కేసునమోదు చేశారు. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిపై గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు ఉండటంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. లావాదేవీల్లో తేడా రావటంతోనే కిడ్నీ రాకెట్ వ్యవహారం వెలుగు చూసింది. కిడ్నీ కోల్పోయిన మధుబాబుకు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు.

## పిన్నెల్లి బెయిల్‌పై తీర్పు 18కి వాయిదా

గుంటూరు: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్లపై తీర్పును కోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరి రావుపై దాడి, కారంపూడి సీఐ నారాయణ స్వామిపై దాడికేసుల్లో పిన్నెల్లి అరెస్టయ్యారు. ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ రెండు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి మాచర్ల కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా... న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది. దీంతో ఆయన గుంటూరు 2వ అదనపు జిల్లా సెషన్స్‌కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ బుధవారం విచారణకు రాగా... పిన్నెల్లి తరపున న్యాయవాదులు బెయిల్ కోసం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశ్విని కుమార్ వాదనలు వినిపిస్తూ బెయిల్ ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. పిన్నెల్లి నేర చరిత్ర గురించి చెబుతూ ఈ కేసులో మరికొంత మందిని అరెస్టు చేయాల్సి ఉన్నందున బెయిల్ ఇవ్వొద్దని కోరారు. పిన్నెల్లి కొద్ది రోజులు పరారుకావటంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. ప్రస్తుతం నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారని,పోలీసు విచారణకు ఏమాత్రం సహకరించటం లేదన్న విషయాన్ని కూడా ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీస్ కస్టడీ విచారణ వివరాల్ని కోర్టు ముందుంచారు. ఈ కేసుల్లో విచారణ ఇంకా జరగాల్సి ఉన్నందున ఈనెల 18కి తీర్పువాయిదా వేస్తూ న్యాయమూర్తి శరత్ బాబు ఆదేశాలు జారీ చేశారు.

# పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం

- వసతి గృహాల్లో ఖాళీలు త్వరలో భర్తీచేస్తాం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వెల్లడి
- వరుసగా మూడోరోజూ వినతుల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని, వసతి గృహాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో మూడవ రోజు బుధవారం కూడా ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘ నాయకులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు, వివిధవర్గాల ప్రజలు కలిసి మంత్రికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ 5ఏళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ వ్యవస్థ పాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమశాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.

అనంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు మంత్రిని కలిసి... వసతి గృహాల్లో మెస్‌చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని, ప్రతినెల మెడికల్‌క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని, మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామని మంత్రి అన్నారు.

## ధర్మారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం అదేశం



విజయవాడ: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి, సమాచార పౌరసంబంధాలశాఖ మాజీ కమిషనర్ విజయ్‌కుమార్‌రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ధర్మా రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డిల పదవీ కాలంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ధర్మారెడ్డిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగా... విజయ్‌కుమార్‌రెడ్డిపై జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదులిచ్చాయి.

ఇటీవలే ధర్మారెడ్డి ఉద్యోగ విరమణ చేయగా, కేంద్రంలో చేరేందుకు ఢిల్లీకి వెళ్లిన తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వీలవకపోవటంతో వెనక్కు వచ్చారు. దర్యాప్తులో భాగంగావారి అవినీతికి సహకరించిన ఇతర ఉద్యోగులనూ విచారణ పరిధిలోకి తేవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీవాణి టిక్కెట్లలో అక్రమాలకు పాల్పడ్డారని, టీటీడీని అడ్డం పెట్టుకుని వైసీపీకి విరాళాలు సేకరించారని, బడ్జెట్‌తో సంబంధం లేకుండా సివిల్ కాంట్రాక్ట్ పనులు ఇచ్చారని ధర్మారెడ్డిపై అభియోగాలు ఉన్నాయి. సమాచార శాఖలో ప్రకటనల పేరిట కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని విజయ్ కుమార్‌పై ఆరోపణలు వచ్చాయి. పూర్తి స్థాయిలో అన్ని కోణాల్లో విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది.

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్

అమరావతి (చైతన్యరథం): హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు గన్నవరం విమానాశ్రయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా, యాత్రలో ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్ని ఏర్పాట్లను చేశారని, వారికి హజ్ యాత్రికుల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్, హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్, టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ఫతావుల్లా, ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, తదితరులు పాల్గొన్నారు.



## కిలారికి టీడీపీ నేతల ఘన నివాళి

నెల్లూరు: సీనియర్ టీడీపీ నాయకుడు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు సంతాప సభ బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగింది.

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. వెంకటస్వామినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటస్వామినాయుడుతో తన అనుబంధాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్‌పై విచారణ హర్షణీయం

విజయవాడ: గత ఐదేళ్ల కాలంలో సమాచారశాఖ కమిషనర్ చేసిన అధికార దుర్వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించటంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి, ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షుడు (న్యూఢిల్లీ) చలాది పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పత్రికలకు ప్రకటనలు జారీ చేయడంలో వివక్షత చూపటం, రాష్ట్రంలో ఎందరో సీనియర్ జర్నలిస్టులు, సమర్థులు ఉండగా పొరుగు రాష్ట్రం నుంచి ఒక పాత్రికేయుడిని రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుగా నియమించటం, అలాగే ఆ రాష్ట్రానికి చెందిన కొందరు ప్రభుత్వానుకూల పత్రిక నుంచి కొందరిని సలహాదారులుగా నియమించి ఏపీ జర్నలిస్టులను అవమానించారని పేర్కొన్నారు. దీని వెనుక ఎవరి హస్తం ఉందో దర్యాప్తు చేయాలని కోరారు.

# పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

### - చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతి చైతన్యరథం: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జూలై 1నుండి ఆగస్టు 31 వరకు నిర్వహించుటలో భాగంగా తిరుపతి మండలం పంచాయితీలో ఉదయం 7.గం.కు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి ప్రారంభించి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా డయేరియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి రోగాల బారిన పడకుండా ఉంటామని ఈ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంయుక్తంగా పేర్కొన్నారు.మంగళవారం ఉదయం తిరుపతి మండలం మంగళం పంచాయితీలో ఉదయం 7.గం.కు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నానితో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై, ఆగస్ట్ రెండు మాసాలు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించామని సూచించిన మేరకు జూలై 1వ తేదీన మన రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించియున్నారని, అందులో భాగంగానే ఈ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, అధికారులతో కలిసి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందనీ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా డయేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా ఉండొచ్చు అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో విస్తృతంగా అవగాహన కల్పించాలనీ తెలిపారు. తిరుపతి జిల్లాలో గడిచిన మూడు నాలుగు నెలల్లో



అతిసారం కేసులు నమోదు కావడం జరిగిందని, తిరుపతి పట్టణ పరిసరాలలో డెంగ్యూ కేసులు అధికంగా ఉన్నాయని తెలిపారు. నీటి నిల్వలు చాలాకాలం పాటు ఉండడం ద్వారా కూడా డెంగ్యూ కేసులు వస్తున్నాయని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అలాగే కాచిన నీటిని త్రాగడం మంచిదని తెలిపారు. శానిటేషన్ కార్యక్రమాలపై మరింతగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. డ్రైనేజ్ తరుచుగా క్లీన్ చేయడం, కాచిన నీటిని త్రాగినట్లైతే చాల వరకు అతిసారం తగ్గుతుందని తెలిపారు. ఫ్రై డే - డ్రై డే క్యాంపైన్‌లో భాగంగా ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్నటువంటి నీటి నిల్వలు తొలగించినట్లైతే డెంగ్యూ లార్వా పెరగడాని అవకాశం లేకుండా అరికట్టవచ్చని తెలిపారు. పంచాయతీ సిబ్బంది మరియు మునిసిపల్ అధికారులు డ్రైన్స్ అన్నిటిని తరుచుగా శుభ్రపరిస్తే, డ్రైన్స్ లో నీటి ప్రవాహం ఉన్నట్లైతే దోమలు రావని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం మొత్తం అవగాహన కల్పించేందుకు ఎం.ఎల్.ఏ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. అధికారులు, ప్రజలు దీనిని అర్థం చేసుకొని ఈ నాలుగైదు నెలలు తగిన జాగ్రత్తలు పాటించినట్లైతే అతిసారం మరియు డెంగ్యూ మలేరియా కేసులు అరికట్టవచ్చని తెలిపారు.

అనంతరం ఎంఎల్ఎ పులివర్తి నాని మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తే మంచి సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నేటి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఫ్రై డే - డ్రై డే క్యాంపైన్ లో భాగంగా ప్రతి శుక్రవారం నీటి నిల్వలపై పరీక్షిస్తూ ఎక్కడికక్కడ అపరిశుభ్రంగా ఉన్నదానిని శుభ్రం చేస్తే పలు జ్వరాలు, డయేరియా నివారించవచ్చని, ఉమ్మడి మంగళం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా చేయాలని పనిచేస్తున్నామని, గంజాయిని కూడా పూర్తిగా అరికడతామని తెలిపారు. ఉమ్మడి మంగళం పంచాయతీ కి సంబంధించి సెపరేట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా శాంతి భద్రతలు, పరిశుభ్రత,ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ళు, త్రాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శ్రీకాంత్




కుప్పం చైతన్యరథం: శాంతిపురం మండల పశువైద్య కేంద్రములో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన "పశుగ్రాస వారోత్సవాలు కార్యక్రమములో భాగంగా మొక్కజొన్న పశుగ్రాస విత్తనములను 75 శాతం సబ్సిడితో మండలము లోని పాడి రైతులకు శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ చే పంపిణీ చేయడం జరిగినది. మండలములోని రైతు సేవా కేంద్రముల యందు మొక్కజొన్న పశుగ్రాస విత్తనములు అందుబాటులో ఉంచడం జరిగినది అని, మొదటి విడతలో మండలానికి 5000 కేజీల విత్తనములు సరఫరా చేయడం జరిగినది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో విశ్వనాథ నాయుడు,ఉదయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, పివి నాగరాజు, చంద్రశేఖర్, ఆర్ఎస్ మని,గోపాల్, ఉయ్యాల జయరామి రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీరాములు నాగరాజు,హరినాథ్ రెడ్డి, రమేష్ అనసూయ, సుగుణమ్మ , పలువురు టిడిపి నాయకులు, మండలం లోని పశు వైద్యు సిబ్బంది డాక్టర్ చంద్రశేఖర్ చాహుతుల్లా రైతులు పాల్గొన్నారు.

## మక్కెన అంత్యక్రియల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి చైతన్యరథం: కావలి పట్టణం 31 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్యన హరిబాబు ఉత్తర క్రియలకు బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటిగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. హరిబాబు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే మా ప్రభుత్వ అజెండా: ప్రశాంతి రెడ్డి

**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడమే నా లక్ష్యం ..**

**- మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ**

కోవూరు చైతన్యరథం: అభివృద్ధి సంక్షేమమే మా ప్రభుత్వ అజెండా అని పెనుబల్లి గ్రామలో పీర్ల చావిడి ప్రారంభోత్సవాని ముఖ్యతిదిగా పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. తనను ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ వాసులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తన వద్దకు రావచ్చున్నారు ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా నూతనంగా నిర్మించిన పీర్ల చావిడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రశాంతి రెడ్డికి మేళతాళాలతో గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెనుబల్లి గ్రామంలో సమస్యలకు సంబంధించి ప్రజల విన్నపాలు విని వారి వద్ద నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కులమతాలకు అతీతమైన మొహర్రం పండుగ సందర్భంగా అన్నదానమనే పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన అఖండ విజయాన్ని పురస్కరించుకొని అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టి విజయోత్సవాలు నిర్వహించవద్దని నాయకులకు సూచించారు.

గత ప్రభుత్వ హయాంలో పెన్షన్స్ తీసేసిన వారిలో అర్హులైన వారిని గుర్తించి సచివాలయాలలో తిరిగి వారి పేర్లు నమోదు చేయాలని కార్యకర్తలను ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు



సాగుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. గ్రామాల వారిగా స్థానిక నాయకులతో మాట్లాడి ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనను ఎమ్మెల్యేగా ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన టిడిపి మిత్రపక్ష బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలకు ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, సీనియర్ నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కోదూరు కమలాకర్ రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు ఉప్పాల మహేంద్ర, సుధాకర్, రియాజ్, సలీం, ఓడా పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, చైతన్యరథం: రోటరీ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ లో శ్రీకాళహస్తి 2024-2025 సంస్థాపన కార్యక్రమం రోటరీ క్లబ్ సిల్వర్ జూబ్లీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రోటరీ జిల్లా ఎలెక్ట్ గవర్నర్ బి. ఆర్ శ్రీధర్, జోనల్ గవర్నర్ హేమచంద్ర, అసిస్టెంట్ గవర్నర్ కరుణానిధి, చిలిపిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఫాస్ట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ అధ్యక్ష వహించగా,ఫాస్ట్ సెక్రటరీ డాక్టర్ వెంకటరామన్ మాట్లాడుతూ వారు హయాంలో నూతనంగా నిర్మించిన గోల్డెన్ జూబ్లీ హాల్ గురించి, సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మహిళా సాధికారిక కింద 30 కుట్టుమిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కొత్త గవర్నర్ 2024,25 సంవత్సరానికి గాను ఏ శైలజ ప్రెసిడెంట్ గా, సిద్దులు గారి ప్రసాద్ సెక్రటరీగా నియమించారు. అనంతరం నూతనంగా నియమితులైన గవర్నర్ ప్రెసిడెంట్ శైలజ,



సెక్రెటరీ సిద్దులుగారి ప్రసాదు 2024 25 సంవత్సరంలో చేపట్టబోయి కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఆ తర్వాత డిస్ట్రిక్ గవర్నర్ బి ఆర్ శ్రీధర్, రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి గొప్పగా కొనియాడారు. అలాగే మహిళా సాధికారల గురించి తెలియజేస్తూ తనవంతుగా 25 కుట్టుమిషన్లు, రెండు ఆవులను రోట్లీ క్లబ్ వారికి ఇస్తామని తెలియజేశారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సి ఎస్ ఆర్ నిధులు గురించి చక్కగా తెలియజేసి రోట్లీ క్లబ్ కు ఆ నిధులను అనుసంధానం చేయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు తిరుపతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, నూతనంగా చేరిన రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠపురంలో ఉచిత ఇసుక పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**



పెదకూరపాడు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అమరావతి మండలం వైకుంఠ పురం గ్రామంలో పెదకూరపాడు నియోజ కవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి.. అనంతరం ఇసుక ర్యాంప్ వద్ద ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఉచిత ఇసుకతో పేదవారి సొంత ఇంటి కల నేరవేరుతుంద న్నారు. నిర్మాణ రంగం అభివృద్ధికి ఉచిత ఇసుక విధానం తోడ్పాటు అందిస్తుందని.. నెలరోజుల్లోనే ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో ప్రజా ప్రభుత్వమన్న పేరును సార్థకం చేసుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మురళీకృష్ణ, మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగిని, ఎమ్మార్వో రమణారావు, గుంటూరు మిర్చి మాజీ డైరెక్టర్ వెన్న సాంబశివ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు అలోకం సుధాకర్ బాబు, మాజీ జెడ్పిటిసి షేక్ జానీ , ఎంపీపీ మేకల హనుమంతరావు , తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాత్రి సమయంలో రోడ్డెక్కిన ఎమ్మెల్యే చదలవాడ

**- మురుగు కాల్వల్లో నీరు నిలచిపోవడం పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు**

**- సమస్య పరిష్కరించాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశం**



నరసరావు పేట (చైతన్యరథం): వర్షపు నీరు మురికి కాల్వలో నిలిచిపోవడం పై స్థానిక 31 వార్డ్ ప్రజలు చేసిన ఫిర్యాదు పై నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు రాత్రి సమయంలోనూ స్పందించారు. కలెక్టరేట్లో సమావేశంలో ఉన్న సమయంలో మురుగు కాల్వలో నీరు పారడం లేదని, మురుగు నీరు ఇళ్లలోకి చేరే అవకాశం ఉందని ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో కలెక్టరేట్లో సమావేశంలో ఉన్నప్పటికీ.. అటు నుండి నేరుగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. మున్సిపల్ కమిషనర్‌ను తోడుగా తీసుకెళ్లి సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. తక్షణమే మురుగు కాల్వల్లో పూడిక తొలగించాలని ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో ఇలాంటి సమస్య మళ్లీ తలెత్తకుండా ముందే పూడిక తీసివేతలు ప్రారంభించాలన్నారు. ఇలాంటి సమస్యతో మరోసారి ఫిర్యాదు వచ్చే అవకావం లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అధికారుల్ని ఆదేశించారు.

# వైసీపీ హత్యా రాజకీయాలపై మండిపాటు



**- ఆదికేశవులు హత్యను తీవ్రంగా ఖండించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్**

**- పాడె మోసిన జిల్లా అధ్యక్షులు**

అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి నెల రోజులైనా వైసీపీ దౌర్జన్యాలు ఆగలేదని, రాజకీయ కక్షతోనే రాయదుర్గం మండలం మెచ్చిన గ్రామంలో టీడీపీ నేత ఆదికేశవులును దారుణంగా హత్య చేశారని టీడీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ మండిపడ్డారు. బుధవారం సాయంత్రం ఆదికేశవులు మృతదేహానికి టిడిపి జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆదికేశవులు పాడెమోశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను అక్రమ కేసుల్లో ఇరికించి తీవ్ర ఇబ్బంది పెట్టారన్నారు. అప్పుడు అధికారం మాదే అన్న ధీమాతో బీసీలపై దాడులు చేస్తే ఇప్పుడు అధికారం దక్కలేదనే అక్కసుతో బీసి నాయకులపై దాడులకు తెగబడుతున్నారని, హత్య చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో గొడవలు చేసి చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెచ్చిరిలో ఆదికేశవులు హత్యకు ఏమి సమాధానం చెబుతావు జగన్మోహన్ రెడ్డీ అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులు, జిల్లా టిడిపి పార్టీ బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ఆయనతోపాటు మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు పోట్ల రవి, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**- చందర్లపాడులో ఎస్సీ (బాలుర) హాస్టల్ పునఃప్రారంభం**



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గం చందర్లపాడు మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం మూతపడి చుట్టు పక్కల గ్రామాల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, గత నెల 27వ తేదీ ఎమ్మెల్యే విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వెంటనే స్పందిస్తూ, జిల్లా కలెక్టర్ కు లేఖ రాసి వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. కాగా, బుధవారం నాడు మండల కేంద్రం చందర్లపాడులో ఎస్సీ (బాలుర) వసతి గృహాన్ని ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలసి పునఃప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి మౌలిక వసతులకు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ హయాంతో సాంఘీక సంక్షేమ శాఖ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని ఆరోపించారు. ఆ శాఖకు కేటాయించిన నిధులు ఏమయ్యాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో వసతులు లేవు. విద్యార్థులకు మెనూకు సంబంధించిన బిల్లులు అందటం లేదని మండిపడ్డారు. వీటన్నింటినీ పరిష్కరించడం కూటమి ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలనీ అన్నారు.

# కిలారి చేసిన పనుల వల్లే బంధువులకన్నా ఎక్కువగా మనందరం స్మరించుకుంటున్నాం

**- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): కిలారి చేసిన పనుల వల్లే బంధువులకన్నా ఎక్కువగా మనందరం స్మరించుకుంటున్నామని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేత కిలారి వెంకట్ స్వామి నాయుడు సంతాప సభ జరిగింది. టిడిపి నేతలు అందరూ వెంకటస్వామి నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. మనలో, మనతో కలిసి మెలిసి బతికిన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం. చనిపోయే పదిహేను రోజులు ముందు కూడా నన్ను కలిశారు. ఆయన మనలో లేకుండా పోతారని ఎవరు ఊహించలేదు. ఎంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి మన మధ్య లేకపోవడం షాక్ కు గురిచేసిందన్నారు. ఆయన చేసిన పనుల వల్లే బంధువుల కంటే ఎక్కువగా మనం అందరం కలిసి ఆయనకు నివాళులు అర్పించుకుంటున్నామన్నారు.తెలుగుదేశం పార్టీ తరపున కిలారి వెంకటస్వామి నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాం. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మీ నాయుడు, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు, సురేంద్ర రెడ్డి ఆంజనేయ రెడ్డి, చాట్ల నరసింహారావు, గునుకుల కిషోర్, పనబాక భూలక్ష్మి, బొమ్మి సురేంద్ర, రాజా నాయుడు, మామిడాల మధు, పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ-రాష్ట్ర ప్రగతికి బాట

**- ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్**




విజయవాడ (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని.. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ అన్నారు. కొనకంచి గ్రామంలో విజయవాడ పార్లమెంట్ సభ్యు లు కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతో కలిసి నెట్టెం రఘురామ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజుల లోపే అమలలోకి తేచ్చారు. ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుంది. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానం. పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపింది. ఒక్క ఇసుకకుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారు. వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురు అవతారం ఎత్తి దోచుకున్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారు. జగన్ బినామీ సంస్థ జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించి ప్రజాధనాన్ని ధారదత్తం చేశారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారు. దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుంది. సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచిత ఇసుక అందిస్తాం. జిల్లాల స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాలను సర్వనాశనం చేసిందని ఈ నెల రోజుల్లో ముఖ్యమంత్రి అన్ని స్థాయిల్లో రిపేరు చేయడం మొదలుపెట్టారని ఈ సందర్భంగా రఘురామ్ తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన చంద్రబాబు

## - చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్మికులు



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ముఖాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిరునవ్వులు పూయించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించినందుకు గాను బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ బెజవాడ నజీర్ అధ్వర్యంలో వాసవి కాలనీ అభ్యుదయ కాలేజ్ రోడ్డులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై భవన నిర్మాణ కార్మికులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కార్పొరేటర్ దేవినేని అపర్ణతో కలిసి కాలనీలో పర్యటించి స్థానికంగా సైడ్ డ్రైన్సు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులు పాలాభిషేకం చేయడం కాదని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి చంద్రబాబునాయుడే రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులపై పాలు పోశారని చెప్పారు. ఒక్క భవన నిర్మాణ కార్మికులపైనే కాదని ఆ రంగంపై ఆధార పడిన ఎన్నో లక్షల కుటుంబాల వారిపై చంద్రబాబు పాలు పోశారన్నారు. జగన్మోహన్రెడ్డి మొదటిగా కడుపుకొట్టింది భవన నిర్మాణ కార్మికులదేనన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో ఇసుక లభించకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి చాలా కష్టంగా మారిందన్నారు. పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్ళి అక్కడి రోడ్లపై రాత్రి వేళ పడుకుని పగటివేళ పనులు చేసుకుంటూ జీవనం సాగించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు పాలనలో తాపీ మేస్త్రీగా ఉండి రోజుకు రూ.2 వేలు సంపాదించమే కాకుండా మరో పది మందికి పనికల్పించిన వారు సైతం జగన్ పాలనలో పనులు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఆడవారు ఇళ్ళల్లో పనులు చేసి అక్కడ ఇచ్చిన సద్ది అన్నం తీసుకువచ్చి పిల్లలు, కుటుంబ సభ్యుల కడుపునింపుకుంటున్నామనిలెతంట మంది మహిళలు తనతో చెప్పారని అలాంటి మాటలు విని చలించిపోయాని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అలాంటి దుర్భరమైన పరిస్థితుల మంచి భవన నిర్మాణ కార్మికులు చంద్రబాబునాయుడు విముక్తి కల్పించారన్నారు. ఇసుకను ఉచితంగా అందించడంతో ఇక భవన నిర్మాణ కార్మికులకు చేతి నిండా పని ఉంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని చెప్పారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాలన చాలా ఘోరంగా జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూశారని చెప్పారు. అమరావతిలో నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయ న్నారు. గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గానికి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని. నియోజకవర్గంలో కూడా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మనమందరం అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాస్, పొలగాని జగన్మోహనరావు, పింకి హర్విందర్ సింగ్, కుల్దీప్ కౌర్, మన్నే జయప్రకాష్, యార్లగడ్డ రంగారావు, చలసాని వాసు, వి.రామారావు తదితరులు ఉన్నారు.

# రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల ఔదార్యానికి అభినందనలు

## - జిజిహెచ్ లో 500 పడకల ప్రత్యేక బ్లాక్ నిర్మాణం పరిశీలించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ (చైతన్యరథం) :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా ప్రజలకు ఆరోగ్య ప్రధాయినిగా బాసిల్లుతున్న కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రిలో పరిమితికి మించి రోగుల తాకిడి పెరుగుతున్న నేపధ్యంలో రోగులకు వైద్య సేవలు అందించడం కష్టతరంగా మారింది. 11వందల మంది రోగులకు ఇన్ పెషేంట్ గా జాయిన్ చేసుకుని వారికీ వైద్య సేవలు అందించేందుకు మాత్రమే సౌకర్యాలు కలిగి ఉన్న ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం సుమారు 18వందల నుండి 2వేల వరకు రోగులకి వైద్యులు సేవలు అందిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో కొన్ని సమయాల్లో రోగులు అసహనానికి గురవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే జిజిహేచ్‌కు పెరుగుతున్న ఒత్తిడికి అనుగుణం గా 500 మంది రోగులకు సరిపడేవిధంగా అధునిక వసతి, పడకలు, మౌలిక సదుపాయల కల్పనతో ప్రత్యేక విభాగాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చిన రాంకోనా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ లో డాక్టర్ పట్టా పొంది అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ స్వంత నిధులు సమకూర్చి నిర్మాణం చేయించడం అభినందనీయమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. బుధవారం ఆయన జీజీహేచ్ కు చేరుకొని సూపరిం టెండెంట్ ఎస్ లావణ్య కుమారి చాంబర్లో వైద్యులు, పరిపాలన అధికారులతో జీజీహేచ్ ప్రగతి, అభివృద్ధి పై సమీక్షించ్చారు. అనంతరం సూపరింటీండెంట్ లావణ్య కుమారితో కలిసి నిర్మాణంలో ఉన్న ఎం సి హెచ్ బ్లాక్ ను సందర్శించి నిర్మాణం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన ఈ బిల్డింగ్ ప్రవాస ఆంధ్రులైన రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు తమ సొంత నిధులతో ఇంత పెద్ద భవనం నిర్మాణం చేపట్టడం పట్ల వారికున్న అభిమానం తెలియజేస్తుందన్నారు. వారు అమెరికాలో స్థిరపడినా తాము చదువుకున్న ఆసుపత్రి అభివృద్ధికి సాయం చేయాలనే దృక్పథం వారిలో ఉన్న సమాజం పట్ల గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణం పూర్తైతే మాతాశిశు విభాగంలో గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందించెందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎంతోమంది ఇతర జిల్లాల నుండి వైద్యం కోసం ఇక్కడికి వస్తున్నావారికి ఇంకా మంచి వైద్య సేవలు అందించడానికి దాతల అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ విద్య, వైద్య రంగాలా అభివృద్ధికి ప్రధాన్యత ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ అనిత, ఏ ఓ. అనురాధ, డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్, ఇంజనీరింగ్ డి ఈ చక్రవర్తి, సివిల్ ఇంజనీర్ రాహుల్, వర్క్ షాప్ గ్రేడ్ 2 మెకానిక్ సురేంద్ర, రామ్కోనా ప్రతినిధులు డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ చిట్ల కిరణ్, కాంటాక్టర్ సురేష్, గోకేడ శ్రీరామ చంద్రమూర్తి, తదితరులున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఉచిత ఇసుక పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీషదేవి, విజయభాస్కర్, తదితరులు

# సీఎం చంద్రబాబు దూరదృష్టికి పట్టిసీమ నిదర్శనం



**- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**- కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల**

**విజయవాడ (చైతన్యరథం) :** కృష్ణా డెల్టాకి గోదావరి జలాలను తీసుకురావటం ద్వారా సాగు, తాగునీటి సమస్యలు అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో సంకల్పించిన పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఇప్పుడు మంచి ఫలితాలనిస్తోందని విజయవాడ ఎంపి కేశినేనిశివనాథ్ (చిన్ని) అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్లించిన క్రమంలో.. కృష్ణా డెల్టాకు సాగునీటి, జిల్లా వాసులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు కృష్ణ ఈస్ట్, కృష్ణ వెస్ట్ కెనాల ద్వారా సాగు నీటిని బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,మంత్రి కొలుసు పార్ధసారథి, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత వెంకట ప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలిసి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్విచ్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 17 పంపుల ద్వారా 6.018 క్యూసెక్కుల నీరు కాలువల ద్వారా కృష్ణ నదికి తరలించటం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం పట్టిసీమను వట్టిసీమ అని ఎగతాళి చేసిందని... పంపులు ఆన్ చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. ఇలా నీళ్లు అందించి వుంటే ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చి వుండేది కాదన్నారు. గోదావరి జలాల రాకతో పూర్తిగా డెడ్ స్టోరేజ్ కి చేరుకున్న బ్యారేజీ, ప్రస్తుతం మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో కృష్ణ డెల్టా ఆయకట్టు రైతుల సాగునీటి కి సిద్ధంగా వుందని తెలిపారు. లక్షల ఎకరాల పొలాలకు సాగు నీరు అందించేందుకు బ్యారేజీ వద్ద నీటి నిల్వ సమృద్ధిగా సరిపోతుందన్నారు. సరైన వర్షాలు లేకపోవటంతో పట్టిసీమ పంపులు ఆన్ చేసి గోదావరి జలాలను రాష్ట్ర ప్రభుత్వం కృష్ణనదికి తరలించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఈ నదుల అనుసంధానం వల్లే ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని కొనియాడారు. జిల్లా వాసుల దాహార్తి, రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన జలాలతో ప్రకాశం బ్యారేజీ జలకలను సంతరించుకోవటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సృజన , ఇరిగేషన్ అధికారులతో పాటు అమరావతి రైతులు పాల్గొన్నారు.

# సోమవరం ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ



**- స్విచ్ ఆన్ చేసి రైతులకు నీరు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**కిర్లంపూడి (చైతన్యరథం) :** కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో సోమవారం ఎత్తిపోతల పథకం పునరుద్ధరించి బుధవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పంప్ హౌస్ కు రిబ్బన్ కట్ చేసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రైతులందరికీ నీరు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని 1962 నుంచి నిర్విరామంగా పనిచేస్తున్న పంపింగ్ స్కీం ఆంధ్ర రాష్ట్రంలో ఏదైనా ఉంది అంటే అది సోమవరం పంపింగ్ స్కీం అని ప్రభుత్వంతోపాటు రైతులు ఆర్థిక వనరులు సమకూర్చుకుని నడిపించుకుంటున్నారని అన్నారు. సోమవరం పంపు హౌస్ పునరుద్ధరించి ప్రారంభోత్సవం చేసి రైతులకు నీరందించామని ఏలేరు నీటిని పంపుల ద్వారా లిఫ్ట్ చేసి 1200 ఎకరాలకు సోమవారం లిఫ్ట్ ద్వారా 22 క్యూసెక్కుల నీరు సోమవారం, ఇర్రిపాక, బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, చదరం చంటిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల పద్మనాభం (బాబు), సూతి శ్రీను, మంచి కంటి శ్రీను, జంపన రవి వర్మ, బస్వా చినబాబు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళ విడాకులు తీసుకున్న భర్త నుంచి భరణం కోరవచ్చు : సుప్రీంకోర్టు



ఢిల్లీ : విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలు తమ భర్తల నుంచి భరణం కోరవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 125 కింద మహిళందరికీ, విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు ఈ హక్కు ఉంటుందని కోర్టు తెలిపింది. ముస్లిం మహిళలు ఈ సెక్షన్ కింద భర్తల నుంచి భరణం కోరుతూ పిటిషన్‌లు వేయవచ్చునని కోర్టు పేర్కొంది.

తన నుంచి విడాకులు తీసుకున్న భార్య భరణం కోరుతూ పిటిషన్ వేయడాన్ని సవాల్ చేస్తూ ఓ ముస్లిం భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తన డైవోర్స్‌డ్ భార్య వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరాడు. అయితే సుప్రీంకోర్టు అందుకు నిరాకరించింది. భర్త నుంచి విడాకులు తీసుకున్నప్పటికీ ముస్లిం మహిళకు భరణం కోరే హక్కు ఉన్నదని తెలిపింది.

ఆమెకు భరణం చెల్లించాలని ఆదేశించింది. ఆ ముస్లిం భర్త పిటిషన్‌ను కొట్టివేసింది.

# భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం పట్టివేత..!




ఢిల్లీ : భారత్-చైనా సరిహద్దుల్లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. చొరబాటుదారుల నుంచి 108 కిలోల బంగారు కడ్డీలను పట్టుకున్నది. అయితే, సరిహద్దుల్లో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని పట్టుకోవడం ఐటీబీపీ చరిత్రలో ఇదే తొలిసారి. లడఖ్ సెక్టార్‌లో ఇద్దరు అనుమానితుల వ్యక్తుల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఐటీబీపీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లడఖ్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పెరిగాప్లే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. వారిని విచారించగా ఔషధ మొక్కలను సేకరిస్తున్నామని చెప్పినట్లు పేర్కొంది.

ప్రస్తుత సమయంలో చొరబాటు, స్మగ్లింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఉండగా వారి వద్ద తనిఖీలు చేయగా 108 బంగారం దొరికినట్లు తెలిపారు. అలాగే, ఓ బైనాక్యులర్, కొన్ని కత్తులు, చైనీస్ ఫుడ్, రెండు పోనీలు, మరో రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని.. మరో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను లడఖ్‌లోని హన్లీ గ్రామానికి చెందిన టెన్జింగ్ టార్గే (40), చెరింగ్ చంబా (69) గురించినట్లు పేర్కొన్నారు. లడఖ్, శ్రీనగర్ సెక్టార్‌లో ఐటీబీపీ తనిఖీలు చేస్తుందని చెప్పారు. అనుమానిత వ్యక్తులను తప్పించుకునేందుకు యత్నించగా పెట్రోలింగ్ పార్టీ పట్టుకుందని తెలిపారు. లడఖ్ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామని.. అనుమానితులను కస్టమ్స్ విభాగానికి అప్పగించనున్నట్లు అధికారులు వివరించారు.

## అవసరమైతే మీ పాదాలకు మొక్కుతా...

# సహనం కోల్పోయిన సీఎం నితీష్

### - సీఎం చర్యతో అవాక్కయిన అధికారులు



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో వేదికపైనే సహనం కోల్పోయారు. ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్యం చేస్తారు. వారితో ముఖాముఖీ మాట్లాడుతూ ఒక్కసారిగా సీట్లోంచి లేచి చేతులు జోడించారు. "మీరు కావాలనుకుంటే...మేము పాదాలకు మొక్కుతాం" అంటూ నితీష్ ఒక ఇంజనీర్‌ను ఉద్దేశించి అనడంతో ఆయన తిరిగి చేతులు జోడించారు. అ కాసేపటికే నితీష్ శాంతించారు. ఇటీవల బీహార్‌లో డజనుకు పైగా కాజ్‌వేలు కూలిపోయిన నేపథ్యంలో నితీష్ స్పందన ప్రాధాన్యత సంతరించుకుంది.

జేపీ గంగా పాత్‌వే మూడో దశను నితీష్ బుధవారంనాడు ప్రారంభించారు. ప్రస్తుతం దిఘా నుంచి పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వరకూ 12.5 కిలోమీటర్ల పొడవునా వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. అదనంగా మరో 4.5 కిలోమీటర్ల స్ట్రెచ్ నిర్మాణం జరుగుతోంది. ఇది పాట్నా ఘాట్ వరకూ విస్తరించడం జరుగుతోంది. దిఘా నుంచి గైఘాట్ వరకూ ట్రాఫిక్‌ను తెరవడం వల్ల ప్రజలు పాట్నా నగరానికి చేరుకోవడానికి అశోక్ రాజ్ పథ్‌లో రద్దీని నివారించవచ్చు. కాగా, గత రెండు వారాల్లోనే డజనుకు పైగా కాజ్‌వేలు కుప్పకూలడం నితీష్ కుమార్ సర్కార్‌కు తలనొప్పిగా మారింది. ఈ ఘటనల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోనప్పటికీ రాజకీయంగా దుమారం రేగడంతో ప్రభుత్వం తక్షణ చర్యలకు దిగింది.

15 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసి, కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బకాయిలను నిలిపివేసింది. శివన్, శరణ్, మధుబని, అరారియా, ఈస్ట్ చంపరాన్, కృష్ణగంజ్ జిల్లాల్లో గత 17 రోజుల్లో 10 బ్రిడ్జిలు కూలిపోయినట్టు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. చిన్న వంతెనలు, కాజ్‌వేలు కుప్పకూలడానికి ఇంజనీర్ల నిర్లక్ష్యం, నిఘా లేమి ప్రధాన కారణాలుగా డబ్ల్యూఆర్‌డీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ చైతన్య ప్రసాద్ తెలిపారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ డీప్‌ఫేక్ వీడియో..

### – కేసు నమోదు చేసిన పోలీసులు



ఢిల్లీ : మన భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సాంకేతిక సమస్యల్లో ఇది ఒకటి. మానవుల పురోగతి కోసం 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'ని తీసుకొస్తే.. దాన్ని కొంతమంది తప్పుడు పనులకు వినియోగిస్తున్నారు. చివరికి.. రాజకీయ నేతలను సైతం విడిచిపెట్టడం లేదు. నేతలు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడమో, ఇతర వీడియోల్లో ముఖాన్ని మార్చడమో చేస్తూ.. సరికొత్త వివాదాలకు తెరలేపుతున్నారు. ఇప్పటికే ఇలాంటి వీడియోలు ఎన్నో నెట్టింట్లో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆ తరహాలోనే ఎడిట్ చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ వీడియో ఒకటి తీవ్ర కలకలం రేపుతోంది. అందులో ఆమె మీడియాకు ఒక బైట్ ఇస్తున్నట్లు కనిపించారు. అంతేకాదు.. గుడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్‌ను (జీఎస్టీ) గోపనీయ సూచనా పన్నుగా పేర్కొన్నట్టు చూపించారు. నిజానికి.. దాని ఒరిజినల్ వీడియో పూర్తిగా భిన్నమైనది. అందులో ఉన్న మహిళ ముఖాన్ని ఎడిట్ చేసి.. నిర్మలా ఫేస్‌తో మార్చేశారు. ఈ డీప్‌ఫేక్ వీడియోని చిరాగ్ పటేల్ అనే ఓ వ్యక్తి ఎక్స్ వేదికగా షేర్ చేశాడు. దీంతో.. అది వైరల్ అయ్యింది. ఈ విషయం పోలీసుల దృష్టికి రావడంతో.. వాళ్లు వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకున్నారు. చిరాగ్ పటేల్ వ్యక్తిపై కేసు ఐటీ చట్టం 2000లోని సెక్షన్ 66ఈ కింద కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘవి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ఫేక్ వీడియోలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నకిలీ వీడియోని వ్యాప్తి చేసినందుకు.. చిరాగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. "పౌరులను తప్పుదోవ పట్టించేందుకే ఈ ప్రయత్నం. ఇలాంటి మానిప్యులేటివ్ వ్యూహాలకు ఎవ్వరూ మోసపోకూడదు. డిజిటల్ స్పేస్‌లో సత్యం, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇవ్వాలి" అంటూ సంఘవి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# కర్ణాటకలో ముడా కుంభకోణం ప్రకంపనలు..



### - సిద్ధరామయ్య సహా తొమ్మిది మందిపై ఫిర్యాదు

కర్ణాటక : మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం కర్ణాటక లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ స్కామ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ స్కామ్ ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ లబ్ధి పొందారని ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం దంపతులు సహా తొమ్మిది మందిపై మైసూరులోని విజయనగర్ పోలీస్ స్టేషన్‌లో సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ కంప్లైంట్ ఇచ్చారు.

భూకేటాయింపుల కుంభకోణంలో సీఎం సహా ఆయన సతీమణి పార్వతమ్మ, ముడా అధికారులతోపాటు మైసూరు జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని స్నేహమయి డిమాండ్ చేశారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని చెబుతూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

సిద్దరామయ్య, ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర రూ. 4000 కోట్ల భూకుంభకోణానికి పాల్పడ్డారని ఆ రాష్ట్ర బీజేపీ ఆరోపిస్తోంది. సొంత జిల్లా మైసూరులో సీఎం తన సతీమణి పార్వతమ్మ పేరిట చట్టవిరుద్ధంగా కోట్ల విలువజేసే భూములు కేటాయించుకొన్నారని ప్రతిపక్ష బీజేపీ నాయకుడు ఆర్ అశోక్ ఆరోపించారు. ఈ కుంభకోణంలో మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) ఉన్నతాధికారులు ప్రమేయం కూడా ఉన్నదన్నారు. విషయం బయటకు రాకుండా ఉండేందుకే వారిని ప్రభుత్వం ఉన్నట్టుండి బదిలీపై పంపించిందని ఆరోపించారు. ఈ కుంభకోణం వివరాలు పూర్తిగా వెలుగులోకి రావాలంటే సీబీఐతో లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**ఏమిటీ స్కాం?**

బీజేపీ నేతల ఆరోపణల ప్రకారం.. మైసూరు శివారుల్లోని గ్రామీణ ప్రాంతాల్లో సిద్దరామయ్య భార్య పార్వతమ్మకు 3 ఎకరాల 16 గుంటల భూములు ఉన్నాయి. అయితే, అవసరాల దృష్ట్యా ఆ భూములను సేకరించిన ప్రభుత్వం.. వాటికి బదులుగా నగరంలోపల అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా చెప్పుకొనే విజయనగర్, దట్టగల్లీ, జేపీ నగర్, ఆర్టీ నగర్, హంచయా-సతాగల్లీలో సిద్దు కుటుంబానికి భూములను కేటాయించింది. 50:50 నిష్పత్తిలో (పడావు పడ్డ ఒక ఎకరా తీసుకొంటే, అభివృద్ధి చేసిన అర్ధ ఎకరం ఇవ్వడం) ఈ భూముల కేటాయింపు జరిగింది. అయితే, సిద్దు కుటుంబానికి అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఆ భూములను కేటాయించాలని ఎవరు సిఫారసు చేశారని ఆర్ అశోక్ నిలదీశారు. క్యాబినెట్ అనుమతి లేకుండా భూములు కేటాయించే అధికారం ఎవరికి ఉంటుందని, ముఖ్యమంత్రికి తెలియకుండానే ఇంత పెద్ద కుంభకోణం జరిగిందా? అని ఆయన ప్రశ్నించారు.

**నాకేమీ తెలియదు: సీఎం సిద్ధరామయ్య**

బీజేపీ నేతల ఆరోపణలను సీఎం సిద్దరామయ్య ఖండించారు. తమ కుటుంబానికి ఎవరు, ఎలా ఆ భూములను కేటాయించారో తనకు తెలియదని పేర్కొన్నారు. బీజేపీ హయాంలోనే ఈ కేటాయింపులు జరిగినట్టు చెప్పుకొచ్చారు. రింగ్‌రోడ్డుకు సమీపంలో తన భార్య పేరిట 3.16 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. తమ 3.16 ఎకరాలను సేకరించకుండానే ముడా అధికారులు అక్కడ లే అవుట్ వేశారని చెప్పారు. ఆ స్థలాలను లబ్ధిదారులకు పంపిణీ కూడా చేశారని అన్నారు. చట్ట ప్రకారం మా భూములకు బదులుగా 50:50 ప్రాతిపదికన వేరేచోట భూములు ఇస్తామని ముడా అంగీకరించిందని చెప్పారు. ఇదంతా బీజేపీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని అన్నారు. ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. భూముల కేటాయింపుల్లో 50:50 ఫార్ములాను బీజేపీనే ప్రతిపాదించిందని పేర్కొన్నారు.

# పాక్ నేతల ఫోన్‌కాల్స్‌పై ఐఎస్ఐ నిఘా..



పాకిస్థాన్ రాజకీయాలపై సైన్యం పట్టు బిగించింది. ఆర్మీ అధీనంలోని గూఢచార సంస్థ ఐఎస్ఐ దేశీయంగా ఫోన్ కాల్స్, మెసేజ్ లను పరిశీలించేందుకు వీలుగా న్యాయ మంత్రిత్వ శాఖ చట్టాన్ని సవరించింది. దీంతో రాజకీయ నాయకుల వ్యక్తిగత కాల్స్‌ను కూడా గోప్యంగా ఉంచలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే జూలై 8న టెలికాం మంత్రిత్వ శాఖలో మార్పులు చేయాలని తాము సూచించామని న్యాయశాఖ మంత్రి అజం నజీర్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. నేరస్తులు, ఉగ్రవాదుల ఆచూకీ కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నారు. ప్రజాజీవితంలో జోక్యం చేసుకునేందుకు తీసుకురాలేదని నజీర్ పేర్కొన్నారు.

మరోవైపు ఈ బిల్లును పాకిస్థాన్‌లోని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీనిని ఒక నల్ల చట్టంగా అభివర్ణించాయి. ముఖ్యంగా, ఇమ్రానూన్‌కు చెందిన పీటీఐ పార్టీ నాయకుడు ఒమర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఏజెన్సీలు చట్టసభ సభ్యులపైనే వీటిని ప్రయోగిస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేస్తామని ప్రకటించారు. ఈ ఆరోపణలపై ఆర్మీకి చెందిన పీఆర్ విభాగం ఐఎస్‌పీఆర్ స్పందించలేదు. గతంలో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఐఎస్ఐ ట్యాప్ చేసిందనే ఆరోపణలు వచ్చాయి. ఇలాంటి సామూహిక నోటిఫికేషన్‌లు రాజ్యాంగ విరుద్ధమని పీటీఐ చీఫ్ గోహర్ ఖాన్ అన్నారు.

ఈ బిల్లుకు పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మద్దతు తెలిపారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న తీవ్రవాద హింసను రూపుమాపేందుకు ఈ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాల భయాందోళనలను ఆయన తోసిపుచ్చారు. గతంలో ఇమ్రాన్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ కు అనుకూలంగా వ్యవహరించిందన్నారు.

# యుద్ధానికి ఇది సమయం కాదు, చర్చలకు సహకరిస్తాం: మోదీ



రష్యా, ఉక్రెయిన్‌లపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని పునరుద్ఘాటించారు. ఇది యుద్ధాలకు సమయం కాదని, రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని పరిష్కరించేందుకు ఎలాంటి సహకారానికైనా న్యూఢిల్లీ సిద్ధంగా ఉందన్నారు. ఆస్ట్రియాలో పర్యటన సందర్భంగా ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌తో మోదీ బుధవారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఆస్ట్రియా, భారత్ మధ్య దౌత్య సంబంధాలు ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. తనకు ఘనస్వాగతం పలికిన ఆస్ట్రియా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### సమస్యలకు యుద్ధభూమి పరిష్కారం కాదు

గతంలో కూడా చెప్పాను. ఇది యుద్ధాలకు సమయం కాదు. సమస్యలకు పరిష్కారం యుద్ధభూమిలో కనుగొనలేం. యుద్ధంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇండియా, ఆస్ట్రియా దేశాలు రెండూ దౌత్యానికి, చర్చలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఆ దేశగా ఎలాంటి సహకారం అవసరమైనా అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని మోదీ అన్నారు.

### ఉక్రెయిన్‌లో శాంతికి మరోమారు మోదీ పిలుపు

మాస్కోలో రెండ్రోజుల పర్యటన అనంతరం మోదీ ఆస్ట్రియా వచ్చారు. గత 40 ఏళ్లలో ఒక భారత ప్రధాని ఇక్కడ పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా మరోసారి ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన అవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని భారత్, ఆస్ట్రియా సంయుక్తంగా ఖండిస్తున్నాయని, ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా సహించరాదనే ఏకాభిప్రాయానికి తాము వచ్చామని చెప్పారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రారంభంలోనే ఆస్ట్రియాలో పర్యటించే అవకాశం రావడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ పర్యటన తనకు చారిత్రకపరంగానే కాకుండా ప్రత్యేకమైన పర్యటనగా గుర్తుండిపోతుందన్నారు.

కాగా, ఉక్రెయిన్ అశంపై మధ్యవర్తిత్వం ప్రతిపాదన ఏదీ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేయలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్.. మాస్కోలో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ అంశంపై మోదీ సమమర్థవంతంగా మధ్యవర్తిత్వం వహించగలరని రష్యా అనుకుంటోందా అని ప్రశ్నించినప్పుడు ద్వైపాక్షిక చర్చల్లో మధ్యవర్తిత్వ ప్రస్తావన ఏదీ మోదీ చేయలేదని సమాధానమిచ్చారు. పరిష్కార మార్గాలను మోదీ సూచించారని, రష్యాతో సహా ప్రతి ఒక్కరూ శాంతినే కోరుకుంటున్నారని, ఇదే సమయంలో మనం మన భద్రతను కూడా కోరుకుంటున్నామని, దానిపైనే మాస్కో-న్యూఢిల్లీ పరస్పరం అభిప్రాలు పంచుకున్నాయని పెస్కోవ్ వివరించారు.

# 17 మంది చంపిన హంతకుడు.. బ్రెయిన్ దానానికి అంగీకారం!



ఎనిమిదేళ్ల క్రితం ఫ్లోరిడాలోని ఓ పాఠశాలలో చోటుచేసుకున్న భీకర కాల్పుల ఘటన అక్కడివారి కళ్లల్లో ఇంకా కదలాడుతూనే ఉంది. విద్యార్థులు, సిబ్బంది సహా మొత్తం 17 మంది చనిపోయిన ఆ కేసులో తాజాగా ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించాడు. బాధితుల్లో ఒకరితో కుదుర్చుకున్న ఒప్పందంలోని విషయాలు ఇటీవల బయటకు వచ్చాయి.

ఫ్లోరిడా పార్క్ ల్యాండ్‌లోని ఓ హైస్కూల్లో నికోలస్ క్రజ్ అనే యువకుడు ఏఆర్-15 రైఫిల్ కాల్పులకు తెగబడ్డాడు. ఫిబ్రవరి 14, 2018న జరిగిన ఘటనలో 13 మంది విద్యార్థులతోపాటు నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో నిందితుడు జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. అమెరికా చరిత్రలో అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన ఆ ఘటనలో ఆంథోనీ బోర్గెస్ అనే విద్యార్థి (అప్పుడు 15ఏళ్లు) తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. నిందితుడు క్లాస్‌రూమ్‌లోకి రాకుండా డోర్‌కు అడ్డుగా నిలిచిన బోర్గెస్‌పై ఐదుచోట్ల బుల్లెట్లు దూసుకెళ్లాయి. దీంతో పదికిపైగా సర్జరీలు చేయాల్సివచ్చింది. అయితే, ఈ కేసులో న్యాయపోరాటం చేస్తున్న బోర్గెస్.. ఇటీవల ఓ అసాధారణ ప్రతిపాదన తీసుకువచ్చాడు.

నిందితుడి మెదడు కావాలని.. దానిపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తే, ఆ దుర్మార్గానికి పాల్పడటానికి దారితీసిన కారణాలను గుర్తించవచ్చని భావించాడు. తద్వారా భవిష్యత్తులో అటువంటి ఘటనలను నిరోధించవచ్చని అనుకున్న ఆయన.. నిందితుడి మెదడు కోసం. న్యాయస్థానంలో పోరాడాడు. అందుకు నిందితుడు అంగీకరించడంతో వారిమధ్య సివిల్ ఒప్పందం జరిగినట్లు తెలిసింది. ఇందులో భాగంగా క్రజ్ పేరును సినిమాలు, పుస్తకాలతోపాటు ఇతర మీడియా లోనూ వాడుకునే హక్కులు సాధించాడు. వీటితోపాటు బోర్గెస్‌కు 4.3 లక్షల డాలర్లు ఇచ్చేలా అంగీకారం కుదిరింది.

గతంలో ఎన్నడూ ఇటువంటి సెటిల్మెంట్ చూడలేదని, నిజంగా ఇది ఊహించనిదని బాధితుల తరఫు న్యాయవాది స్కాట్ హెబ్లిడోన్ పేర్కొన్నారు. మరోవైపు బాధిత కుటుంబాలకు 26 మిలియన్ డాలర్లను పాఠశాల యాజమాన్యం అందజేయగా, అందులో బోర్గెస్‌కు 1.25 మిలియన్ డాలర్లు లభించాయి. ఈ దుర్ఘటనను అడ్డుకోవడంలో విఫలమైనందుకు ఎఫ్ బీఐ కూడా అతడికి కొంత పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ వ్యవహారానికి సంబంధించి పలు కేసులు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి.

# 41ఏళ్లలో తొలిసారి ఆస్ట్రియాకు భారత ప్రధాని

## మోదీకి ఘన స్వాగతం



భారత్, ఆస్ట్రియా మధ్య స్నేహం దృఢంగా ఉందని, రానున్న కాలంలో మరింత బలపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, మూడు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రియా చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహ్మర్ ఆతిథ్య విందు ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్-ఆస్ట్రియా సంబంధాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారిక చర్చలకు ముందు ప్రధాని మోదీకి కార్ల్ నెహ్మర్ విందు ఇచ్చారు.

అంతకుముందు వియన్నాకు చేరుకున్న ప్రధాని మోదీని కార్ల్ నెహమ్మర్ కౌగిలించుకున్నారు. అలాగే ప్రధానితో సెల్ఫీ సైతం దిగారు. "ప్రధాని మోదీకి స్వాగతం. మిమ్మల్ని ఆస్ట్రియాకు స్వాగతించడం ఆనందంగా, గౌరవంగా ఉంది. ఆస్ట్రియా- భారత్ మిత్ర దేశాలు. ఇరుదేశాల మధ్య బలమైన చర్చలు కోసం ఎదురుచూస్తున్నా" అని ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

రష్యా పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం 41ఏళ్ల తర్వాత ఆస్ట్రియాకు చేరుకున్నారు. ఆస్ట్రియాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి ఆస్ట్రియా విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ షాలెన్ బర్గ్, భారత రాయబారి శంభు కుమారన్, ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. కాగా, భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే మొదటిసారి. అంతకుముందు ఇందిరాగాంధీ ప్రధాని హోదాలో ఆస్ట్రియా పర్యటనకు వెళ్లారు.

కాగా, ప్రధాని మోదీ ఆస్ట్రియా పర్యటనపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "భారత్-ఆస్ట్రియా భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రధాని మోదీకి ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్ వ్యక్తిగత ఆతిథ్యం ఇచ్చారు. ఇది ఇద్దరు నాయకుల మధ్య మొదటి సమావేశం. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు ముందుకు సాగుతున్నాయి." అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే ప్రధాని మోదీ, ఆస్ట్రియా ఛాన్సలర్ కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు.

### ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోదీ

ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. "వియన్నాలో కార్ల్ నెహమ్మర్‌ను కలవడం ఆనందంగా ఉంది. మీ ఆదరణ పొందినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. మన మధ్య జరిగే



చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. ఇరుదేశాలు ప్రపంచ ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తూనే ఉంటాయి. భారత్-ఆస్ట్రియా స్నేహం బలంగా ఉంది. రాబోయే కాలంలో అది మరింత బలపడుతుంది. ఆస్ట్రియా సంగీత సంస్కృతికి ప్రసిద్ధి చెందింది. వందేమాతరం ట్యూన్ చేసినందుకు ఆస్ట్రియాకు ధన్యవాదాలు. " అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఆస్ట్రియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం, వివిధ భౌగోళిక రాజకీయ సవాళ్లపై చర్చించనున్నారు. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెలెన్, ఛాన్సలర్ కార్ల నెహమ్మర్ తో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నారు.